# ప్రజాపక్షం
## జిల్లా అనుబంధం

హన్మకొండ, వరంగల్, జనగాం, మహబూబాబాద్, భూపాలపల్లి, ములుగు
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట

శనివారం | 07 జనవరి, 2026 | పేజీలు : 08


## 24వ వార్డులో సిపిఐ అభ్యర్థి వేముల జ్యోతి ప్రచారం



**ప్రజాపక్షం/భూపాలపల్లి :** భూపాలపల్లి మున్సిపాలిటీ ఎలక్షన్ లో భాగంగా 24 వ వార్డ్ లో కాంగ్రెస్ పార్టీ సిపిఎం బలపరిచిన సిపిఐ పార్టీ అభ్యర్థి వేముల జ్యోతి శ్రీకాంత్ ల కంకి కొడవలి గుర్తుకు ఓటు వేసి అధిక మెజారిటీతో గెలిపించాలని కోరుతూఇంటి ఇంటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమం లో ఉప్పుగాళ్ల ఉప్పుగాళ్ల కిషోర్ రెడ్డీ, సాభీర్ ఖాన్, అశోక్ గౌడ్, ఇర్ఫాన్, మొగిలి, మౌనిక, నందిని, ఝాన్సీ, లింగయ్య, తదితరులు పాల్గొన్నారు.

# 12న దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మె

### వరంగల్ జిల్లా ఆల్ ట్రేడ్ యూనియన్ సంఘాల పిలుపు

**ప్రజాపక్షం/వరంగల్ :** ఫిబ్రవరి 12న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని ఆల్ ట్రేడ్ యూనియన్సఐఎఫ్‌టియూ రాష్ట్ర కార్యదర్శి ఎం శ్రీనివాస్, ఏఐటియుసి వరంగల్ జిల్లాకార్యదర్శి గన్నారపు రమేష్, ఏఐసిటియు జిల్లా కార్యదర్శి ముక్కెర రామస్వామి, సిఐటియు జిల్లా కార్యదర్శి అరూర్ కుమార్, ఏఐసిసిటియు జిల్లా కార్యదర్శి అక్కనపల్లి యాదగిరిలు అన్నారు. వరంగల్ పట్టణంలోని ఓంకార్ భవన్‌లో జిల్లా సదస్సులో ఆయన మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర కార్మిక సంఘాలు, స్వతంత్ర ఫెడరేషన్ల పిలుపులో భాగంగా ఫిబ్రవరి 12 తారీఖున కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్స్ లో రద్దు చేయాలని విబిజిరాంజీ గ్రామీణ ఉపాధి హామీ నూతన చట్టాన్ని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. గత 100 సంవత్సరాల క్రితం పోరాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దుచేసి వాటి స్థానంలో నాలుగు లేబర్ కోడ్స్‌ను తీసుకొచ్చి భారతదేశంలో ఉన్న నాలుగున్నర కోట్ల కార్మిక వర్గాన్ని నూతన బానిసత్వంలోకి నెట్టే ప్రయత్నం బిజెపి ప్రభుత్వం ప్రయత్నం చేస్తుందన్నారు భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చిన 78 సంవత్సరాల తర్వాత కూడా రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హక్కులకు నేడు ముప్పు వాటిల్లిందని, కార్పొరేట్ల పెట్టుబడిదారుల ప్రయోజనాల కోసం వారి సొంత లాభాల కోసం నాలుగు లేబర్ కోడులను అమలుకు తెస్తున్నారన్నారు. 12 గంటల పనిని చట్టబద్ధం చేస్తున్నారు సామాజిక భద్రత పథకాలకు నిధులు తగ్గిస్తున్నది కార్మిక సంఘాల రిజిస్ట్రేషన్ ను కట్టినంతరం చేసి కార్మిక సంఘాలను రద్దు చేసేందుకు బిజెపి ప్రభుత్వం బరితెగించింది రాజ్యాంగం కల్పించిన హక్కులన్నిటిని కాలరాస్తూ కార్మికులుగా గుర్తించకుండా వెట్టి చాకిరి చేసే విధంగా ప్రయత్నం సాగితుందన్నారు.



నాలుగు లేబర్ కోడులను తిప్పి కొట్టి కార్మిక చట్టాలను కాపాడుకోవడం కార్మిక వర్గానికి చాలా అవసరం ఉందన్నారు. కోడ్స్ అమలు జరుగితే కనీస వేతనం ఈఎస్ఐపీఎఫ్ బోనస్ పని భద్రత ఎనిమిది గంటల పని దినాలు సంగం పెట్టుకునే హక్కు యాజమాన్యాల దయాదాక్షిణలతో పని చేయాల్సిన పరిస్థితి ఏర్పడుతుందన్నారు. నాలుగు లేబర్ కోడ్స్ కార్మిక వర్గానికి మరణ శాసనంగా ఏర్పడుతుందని వారన్నారు. ఈ సదస్సుకు ఐఎఫ్‌టియూ జిల్లా అధ్యక్షులు గంగుల దయాకర్ ఏఐసిటియు జిల్లా అధ్యక్షులు సుంచు జగదీశ్వర్ సిఐటియు జిల్లా నాయకులు జన్ను ప్రకాష్, ఏఐటియూసి జిల్లా ఉపాధ్యక్షులు జాన్ పాల్, ఏఐసిటియు జిల్లా ఉపాధ్యక్షులు మాలోత్ సాగర్ ఎగ్గని మల్లికార్జున్ ఎండి మహబూబ్ పాషా, తాటికాయల రత్నం, రామస్వామి, యాదగిరి, మాలి, ప్రభాకర్, నర్సయ్య, రవి, సింగారపు కృష్ణ, నామిల్ల కుమారస్వామి, ఆరెల్లి బాబు, రఘుపతి, బన్న నర్సింహ, శ్యామ్, రాములు, యాకూబ్, చిరంజీవి, ప్రమోదు, సతీష్,మధుసూదనాచారి, అశోక్ పాల్గొన్నారు.

### డబుల్ బెడ్‌రూమ్ ఇండ్ల నిర్మాణాలను
## హౌసింగ్ పోర్టల్‌లో పొందుపర్చాలి




### కలెక్టర్ హైమావతి

**ప్రజాపక్షం/ సిద్ధిపేట :** డబుల్ బెడ్‌రూం ఇండ్ల నిర్మాణ వివరాలను హౌజింగ్ పోర్టల్‌లో పొందుపర్చాలని జిల్లా కలెక్టర్ హైమావతి అన్నారు. శుక్రవారం కలెక్టరేట్‌లో హౌజింగ్, డబుల్ బెడ్‌రూం ఇండ్లను నిర్మించి ఆర్అండ్‌బి పంచాయతీరాజ్. ఈడబ్లుఐడిసి ఇంజనీర్లతో జిల్లా కలెక్టర్ సమవేశం నిర్వహించారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ హైమావతి మాట్లాడారు. డబుల్ బెడ్‌రూం ఇండ్ల నిర్మాణాలకుసంబంధించి పూర్తి స్థాయిరికార్డులను గృహానిర్మాణ శాఖకు అందించాలన్నారు. డబుల్ బెడ్‌రూం ఇండ్ల నిర్మాణాలకు సంబంధించి పూర్తి వివరాలను హౌజింగ్ పోర్టల్ పొందుపర్చాలన్నారు. అదే విధంగా నిర్మాణం పూర్తయిన డబుల్ బెడ్‌రూంలను అర్హులైన లబ్దిదారులను గుర్తించి అందించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈకార్యక్రమంలో హౌజింగ్ పిడి పంచాయతీ రాజ్, ఆర్అండ్‌బి,ఈడబ్లుఐడిసి ఇఇలు, హౌజింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

### ఒక కమ్యూనిస్టు
## వంద మందితో సమానం

### సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అందె అశోక్
### సిపిఐ కౌన్సిలర్ అభ్యర్థి రామగళ్ళ నరేష్ గెలుపుకై ఇంటింట ప్రచారం

**ప్రజాపక్షం/చేర్యాల:** కమ్యూనిస్టు ఒక్కరు ఉన్న వంద మందితో సమానమని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అందె అశోక్ అన్నారు. చేర్యాల మున్సిపాలిటీ ఎన్నికల్లో భాంగా శుక్రవారం పట్టణంలోని 11వ వార్డు సిపిఐ కౌన్సిలర్ అభ్యర్థి రామగళ్ళ నరేష్ గెలుపుకై ఇంటింట ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ చదువుకున్న విద్యావంతుడిగా ప్రజా సమస్యలపై అవగాహన కలిగి ఉన్న వ్యక్తి అని కమ్యూనిస్టు పార్టీ నాయకున్ని గెలిపిచుకోవడం వల్ల ప్రజా సమస్యలు పరిష్కారమవుతాయని అన్నారు. ఈ నెల 11న జరిగే మున్సిపల్ ఎన్నికల్లో కంకి కొడవలి గుర్తుపై ఆమ్యూల్యమైన ఓటు వేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో కనకయ్య, రజిత, కనకరాజు, సత్తయ్య, సురేందర్, ఆశ్విని, రమేష్, ఎల్లయ్య, మల్లేశం, నర్సయ్య పాల్గొన్నారు.



# మహిళా పొదుపు సంఘంలో సిఏ మాయాజాలం

**ప్రజాపక్షం/మంగపేట:** మండలంలో కమలాపురం మహిళా సంఘాల లో ఒక్కొక్కటిగా అక్రమాలు వెలుగుచూస్తున్నాయి. శుక్రవారం రోజు సత్యనారాయణ సంఘంలోని నలుగురు సభ్యులు చెప్పిన వివరాల ప్రకారం కమలాపురం లోని శ్రీ సత్యనారాయణ పొదుపు సంఘంలో 2022 అక్టోబర్ నెలలో బ్యాంక్ లింకేజ్ కింద 7లక్షల 50 వేల ఋణం వచ్చింది అని అరుణలో నాలుగు లక్షల రూపాయలని సిఏ భాష బోయిన కవిత (ఉమా) అనే మహిళా హనుమాన్ శ్రీనిధి గ్రామ సమాఖ్య పొదుపు సంఘంలో బాకీ ఉందని మా నలుగురు సభ్యుల అనగా మంచన విజయ బూర నాగమణి కోరుకొప్పుల రాణి శిరీశెట్టి రజిత పేర్ల మీద నాలుగు లక్షల రూపాయలను వారం రోజులలో మీకు సద్దుబాటు చేస్తాను అని మమ్మల్ని నమ్మించి హనుమాన్ శ్రీనిధి గ్రామ సమాఖ్య పొదుపు సంఘానికి ట్రాన్సర్ చేసింది మిగతా 3ల క్షల 50వేల రూపాయలను ఏడుగురి సభ్యులకు సమానంగా పంచింది. మా నలుగురికి మాత్రం అప్పటి నుండి ఇప్పటివరకు నాలుగు లక్షలు చెల్లించకుండా మా నలుగురికి పంచకుండా కాలయాపన చేస్తుంది. కావున ఆ నాలుగు లక్షలు ఇప్పిస్తే మేము కిస్తీలు కట్టుకొంటాం అని అన్నారు. అవి పెండింగ్ లో ఉండటం వలన మాకు లోన్స్ రాకుండా జరిగింది కావున ఇన్ని సంవత్సరాలనుండి ఆమె నాలుగు లక్షలు వాడుకొని ఉండటం వలన మేము ఆర్థికంగా ఎదుగలేకపోతున్నాం అని సదరు మహిళలు వాపోయారు. కావున సి ఏ భాషబోయిన ఉమా పై చర్యలు తీసుకోని మాకు తగిన న్యాయం చేయాలని వారు కోరుతున్నారు. ఈ విషయం పై సిసి ని వివరణ కోసం ఫోన్ లో ప్రయత్నించగా ఆమె అందుబాటులో కి రాలేదు.

## లక్ష్మీనరసింహస్వామిని దర్శించుకున్న నాయకులు

**ప్రజాపక్షం/భూపాలపల్లి/రేగొండ :** భూపాలపల్లి నియోజకవర్గం రేగొండ మండలం కొడవటంచ శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారిని దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్, భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు దర్శించుకుని, ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆలయ పూజారులు, అధికారులు అతిథులకు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. పూజల అనంతరం స్వామివారి తీర్థ ప్రసాదాలను అందజేశారు. అనంతరం ఆలయ గర్భగుడిలో జరుగుతున్న పనులతో పాటు, ఆలయ మాడవీధులు, అతిథి గృహం, షాపింగ్ కాంప్లెక్స్ లను కలియ తిరుగుతూ పరిశీలించారు. 8వ తేదీన ఆలయానికి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రానున్న నేపథ్యంలో పనులన్నీ యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని సూచించారు.

## సిఎం భారీ బహిరంగ సభ ఏర్పాట్లను పరిశీలన

**ప్రజాపక్షం/గణపురం:** ఈనెల 8వ తేదీన సీఎం రేవంత్ రెడ్డి గణపురం మండలంలోని చెల్పూరు గ్రామ శివారులో నిర్వహించతలపెట్టిన భారీ బహిరంగ సభకు రానున్నారని, అట్టి సభకు సంబంధించిన ఏర్పాట్లను శుక్రవారం భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పరిశీలించారు. హెలీ ప్యాడ్, వాహనాల పార్కింగ్, విద్యుత్, మంచినీరు తదితర విషయాలపై అధికారులతో చర్చించారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ మధురకవి సత్యనారాయణ స్వామి, రజితా రవీందర్, హేమంత్, గండ్ర సత్యనారాయణరెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు సూర్యనేని సంపత్ రావు, దారకొండ నాగరాజు, తీగల శ్రీకాంత్, మరియు కాంగ్రెస్ సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

## ఎన్నికల ప్రచారంలో సీనియర్ నాయకుడు కట్కం అశోక్

**ప్రజాపక్షం/మహాదేవపూర్:** మున్సిపాలిటీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి వొద్నాల శ్రీనివాస్‌కు మద్దతుగా కాంగ్రెస్ సీనియర్ నాయకుడు కట్కం అశోక్ శుక్రవారం మంథని పట్టణంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర ఐటి పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు,టిపిసిసి ప్రధాన కార్యదర్శి దుద్దిళ్ల శ్రీనుబాబు ఆదేశాల మేరకు మంథని 11 వ వార్డు సభ్యుడు వొద్నాల శ్రీనివాస్‌కు మద్దతుగా మున్సిపాలిటీ ఎన్నికల్లో అధిక మెజారిటీతో గెలిపించాలని కోరుతూ ఇంటింటి ప్రచారం నిర్వహించినట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు అభివృద్ధి కార్యక్రమాలను వివరిస్తూ మంథని పట్టణాన్ని అన్ని విధాల అభివృద్ధి జరగాలంటే వొద్నాల శ్రీనివాస్‌ను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకుడు గుడాల శ్రీనివాస్, దందేరా రాజేందర్,కోట సమ్మయ్య, బుర్రి శివ రాజ్, మోతె సాంబయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ఇంటింటి ప్రచారం నిర్వహించిన ఎమ్మెల్యే నాగరాజు

**ప్రజాపక్షం/వర్ధన్నపేట :** వర్ధన్నపేట మున్సిపాలిటీ పరిధిలోని 4వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థి నునావత్ కమిలి భీమా నాయక్ పార్టీ శ్రేణులతో కలిసి తాళ్ల కుంట తండా, బండ తండా, భవానికుంట తండా లో వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. తొలుత గిరిజన మహిళామణులు వారి సాంప్రదాయం ప్రకారం గిరిజన నృత్యాలతో అభిమాన నాయకుడిని ఘన స్వాగతం పలికారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ నియోజకవర్గ పేద ప్రజలకు సొంతింటిని నిర్మించడమే లక్ష్యంగా పని చేస్తున్నానని, భూమి కబ్జాలు చేసే అలవాట్లు నా లేవు పేద ప్రజల సంక్షేమ పథకాలు అందించడమే తన లక్ష్యం అన్నారు. వర్ధన్నపేట మున్సిపాలిటీని రంగాలుగా అభివృద్ధి చేయడమే తన ప్రధాన లక్ష్యమని తెలియజేస్తూ నియోజకవర్గంలోని ఐనవోలు, పర్వతగిరి, హసన్ పర్తి కేంద్రాలలో గెస్ట్ హౌస్‌లు లేవని, అలాంటి భవనాలు నిర్మించుకోవాల్సిన అవసరం కూడా తనకు లేదని తెలిపారు. పేద ప్రజలకు సొంత ఇళ్లు కల్పించడమే లక్ష్యంగా ఇంది రమ్మ ఇండ్లను తీసుకువచ్చానని, సొంత భవనాలు నిర్మించుకోవడం లేదా భూములు కబ్జా చేయడం తన అలవాటు కాదని స్పష్టం చేశారు.నియోజకవర్గ అభి



వృద్ధి కోసం మొత్తం 294 కోట్ల రూపాయలతో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని తెలిపారు. ఇందులో భాగంగా మున్సిపాలిటీ పరిధిలోనే 200 కోట్ల రూపాయలతో ఇంటిగ్రేటెడ్ స్కూల్, వంద పడకల ప్రభుత్వ ఆసుపత్రి, సబ్ జైల్, మునిష్ కోర్టు, మినీ స్టేడియం వంటి కీలక నిర్మాణాలు చేపడుతున్నామని వెల్లడించారు. తండాల్లోని యువత కోసం మినీ స్టేడియం నిర్మాణాన్ని తలపెట్టామని, యువతకు క్రీడా అవకాశాలు పెంచడమే లక్ష్యంగా పని చేస్తున్నామని తెలిపారు. రానున్న రోజుల్లో నియోజకవర్గాన్ని అన్ని విధాల అభివృద్ధి చేసి ఆదర్శంగా నిలుపుతానని ఎమ్మెల్యే నాగరాజు హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా ఇన్చార్జులు బానోతు సింగిలాల్, మెరుగు రాజేష్, వీసం సురేందర్ రెడ్డి, స్థానిక నాయకులు తండా వాసులు, పట్టణ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## కొడకండ్లలో గంజాయి పట్టివేత

**ప్రజాపక్షం/కొడకండ్ల:** మండల కేంద్రంలో గంజాయి కలిగి ఉన్న ముగ్గురు యువకులను పోలీసులు పట్టుకున్నారు. ఈ నెల 5న పెట్రోలింగ్ నిర్వహిస్తున్న ఎస్ఐ చింత రాజు ఆధ్వర్యంలోని పోలీస్ బృందం మోడల్ స్కూల్ పక్కన ఉన్న సివిల్ సప్లై గోదాం వద్ద అనుమానాస్పదంగా ఉన్న ముగ్గురు బుర్క నవీన్, చెన్న సాయి గణేష్, దేశబోయిన సతీష్‌లను అదుపులోకి తీసుకుని తనిఖీ చేయగా గంజాయి లభ్యమైంది. విచారణలో హైదరాబాద్ దూల్‌పేట నుంచి గంజాయి తెచ్చినట్లు వారు అంగీకరించారు. ఒక చిన్న ప్యాకెట్ గంజాయిని రూ.2వేలు తీసుకుని తన స్నేహితులు నవీన్, సతీష్ లతో తాగేందుకు కొడకండ్ల మోడల్ స్కూల్ పక్కనగల సివిల్ సప్లై గోదాం వద్ద గంజాయి తాగేందుకు వచ్చామని తెలుపగా పోలీసులు అదుపులోకి తీసుకుని వాళ్లను శుక్రవారం విచారణ చేసిన అనంతరం నిందితులపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు పంపినట్లు పోలీసులు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది రాకేష్, శ్రీకాంత్, వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

## ఆవు దూడను హతం చేసిన పెద్దపులి

**ప్రజాపక్షం/రఘునాథపల్లి:** గత రెండు మూడు రోజులుగా జిల్లాలోని వివిధ ప్రాంతాలలో సంచరిస్తున్న పెద్దపులి లింగాలఘణపురం మండలంలోని కుందారం నుండి గురువారం రాత్రి బయల్దేరి మండలంలోని శ్రీమన్నారాయణపురం, నిడిగొండ, ఫతేషాపూర్, ఇబ్రహీంపూర్ గ్రామాల మీదుగా మండల గూడెం గ్రామ శివారులో గల పర్శ రాజు వ్యవసాయ బావి వద్ద పశువుల పాకలోని లేగదూడను పెద్దపులి దాడిచేసి చంపేసింది. శుక్రవారం తెల్లవారు జామున వ్యవసాయ పొలానికి వెళ్లిన రాజుకు ఆవు దూడ తల తెగిపోయి చనిపోయి కనిపించడంతో ఒక్కసారిగా భయాందోళనకు గురై వెంటనే కుటుంబ సభ్యులకు, స్థానికులకు సమాచారం అందించాడు. రైతు కుటుంబ సభ్యులతో పాటు అక్కడికి చేరుకున్న స్థానికులు చుట్టూ పక్కల గాలించగా వ్యవసాయ పొలంలో పులి పాదముద్రలు వారు గుర్తించి వెంటనే అటవీశాఖ అధికారులకు, పోలీసులకు సమాచారం అందించారు. వెంటనే ఎస్ఐ దూది మెట్ల నరేష్ యాదవ్ పోలీసులతో కలిసి, జిల్లా అటవీ శాఖ అధికారులను తీసుకుని సంఘటన స్థలానికి చేరుకుని చనిపోయిన ఆవు దూడను, వ్యవసాయ పొలంలోని పులి పాద ముద్రలను వారు సేకరించి గాలించగా పెద్దపులి మేకల గట్టు గ్రామ శివారులోని గుట్టల నుండి అజ్మీర తండా వైపు వెళ్లినట్టుగా పులి పాదముద్రలు వారు గుర్తించారు. సూర్యాస్తమయం నుండి సూర్యోదయం వరకు ఎవరు కూడా బయటకు రావొద్దని అధికారులకు సూచించారు. మొత్తం మీద జిల్లాలో పెద్దపులి సంచారంతో సమీప గ్రామాల ప్రజలకు, అటు పోలీసులకు, ఇటు అటవీశాఖ అధికారులకు కంటిమీద కునుకు లేకుండా పోతుంది. ప్రజలకు ఎవరు కూడా భయాందోళనలకు గురి కాకుండా ధైర్యంగా ఉండాలన్నారు.



## ఆలయ నిర్మాణానికి దేవాదాయ కార్యదర్శికి సర్పంచ్ వినతి

**ప్రజాపక్షం/కాళేశ్వరం:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం మద్దులపల్లి గ్రామ పరిధిలో గోదావరి తీరాన వెలసిన మల్లన్న దేవుని ఆలయానికి నిధులు మంజూరు చేసి ఆలయ నిర్మాణం చేపట్టాలని మద్దులపల్లి సర్పంచ్ ఏల్పుల సరిత, ఉప సర్పంచ్ లచ్చిరెడ్డి శుక్రవారం కాళేశ్వరం క్షేత్రాన్ని సందర్శించిన తెలంగాణ రాష్ట్ర దేవదాయ, ధర్మాదాయ శాఖ ముఖ్య కార్యదర్శి శైలజ రామయ్యార్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజ రామయ్యర్ సానుకూలంగా స్పందించి దేవాదాయశాఖ డిఈ రమేష్ కు ఆలయానికి సంబంధించిన వివరాలు చూడాలని ఆదేశించారు. సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చినట్లు సర్పంచి సరిత తెలిపారు.

## పరీక్ష పే చర్చాపై విద్యార్థులకు అవగాహన

**ప్రజాపక్షం/వాజేడు:** వాజేడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో భారత ప్రధానమంత్రి నరేంద్రమోదీ పరీక్షా పే చర్చా ప్రత్యక్ష ప్రసార కార్యక్రమాన్ని శుక్రవారం పాఠశాల 10 వ తరగతి విద్యార్థులకు ప్యానెల్ బోర్డు ద్వారా వీక్షించారు. వార్షిక పరీక్షలు రాయబోతున్న పదవ తరగతి విద్యార్థులు పరీక్షలను సమర్థవంతంగా రాయడానికి ఆత్మ విశ్వాసం కలిగించడానికి, చదవడంలో ఏకాగ్రత సాధించడానికి,నేర్చుకోవడంలో సంపూర్ణంగా పాల్గొనుట గురించి,జ్ఞాపక శక్తిని పెంచుకోవడం,జీవన నైపుణ్యాలను,వృత్తి నైపుణ్యాలను పెంపొందించుకొనుటకు ఈ కార్యక్రమ వీక్షణ దోహదపడుతుందని విద్యార్థులను ఉద్దేశించి వాజేడు మండల విద్యాశాఖాధికారి తేజావత్ వెంకటేశ్వర రావు అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు సోయం ఆనందరావు, ఆంగ్ల ఉపాధ్యాయులు మల్లయ్య, కోకిల శ్రీరంగం పాల్గొన్నారు.

## మంచినీటి దాహం తీర్చిన బాలవికాస, కాఫడ్ స్వచ్ఛంద సంస్థలు

**ప్రజాపక్షం/వాజేడు:** వాజేడు మండల లోని సుందరయ్య కాలని, శ్రీరాంనగర్ గ్రామంలో కాఫడు స్వచ్ఛంద సంస్థ డైరెక్టర్ లూద్దు రాజు ఆదేశాల మేరకు, కెనడా బాలవికాస సంస్థ సహాయ సహకారాలతో మారుమూల ఏజెన్సీ ప్రాంతంలో ప్రజలకు నీటి దాహం తీర్చడానికి గ్రామంలో కాఫడు స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో చేతి పంపు నిర్మించారు. ఏజెన్సీ ప్రాంతంలో నీటి దాహం తీర్చడానికి చేతి పంపు సహకారము చేసిన బాలవికాస సంస్థ, పేద ప్రజల మీద నిరంతరం పనిచేస్తున్నటువంటి కాఫడు స్వచ్ఛంద సంస్థకి, కాపేడు సంస్థ బృందానికి గ్రామ ప్రజలందరూ కలిసి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రాజబాబు, సర్పంచ్ భరత్ కుమారు, రాజశ్రీ, కామేష్, ప్రశాంత్, ప్రసాదు, స్వరూప, రమాదేవి, ఉష, పద్మ మహిళా సంఘాలు పాల్గొన్నారు.

## బెదిరించి దొంగతనం చేసిన నిందితుల రిమాండ్

**ప్రజాపక్షం/కాటారం:** పెట్రోల్ బంక్‌లో పని చేసే వారిని బెదిరించి డబ్బులు గొంగిలించిన నిందితులను శుక్రవారం రిమాండ్‌కు పంపించినట్లు స్సై ఆకుల శ్రీనివాస్ తెలిపారు.ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం ఈ నెల 3వ తేదీన మండలకేంద్రంలోని భారత్ పెట్రోల్ బంక్‌లో పెట్రోలు పోసుకుని డబ్బులు అడిగిన సిబ్బంది పై గొడవకు దిగి తల్వార్ చూపించి పెదిరించి కలెక్షన్ డబ్బులు తీసుకుని పారిపోయిన మెట్టు రంజిత్,సలేంద్ర రాజులను బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు తెలిపారు.నిందితులను పట్టుకోవడంలో చాచక్యంగా వ్యవహరించిన పోలీసు సిబ్బందిని పలువురు అభినందించారు.

## ఆలయ నిర్మాణానికి వినతి

**ప్రజాపక్షం/మహాదేవపూర్:** మండలంలోని మద్దుల పల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని గోదావరి తీరాన వెలసిన మల్లన్న దేవుని ఆలయానికి నిధులు మంజూరు చేయాలని సర్పంచ్ సరిత, ఉప సర్పంచ్ లచ్చి రెడ్డి శుక్రవారం తెలంగాణ రాష్ట్ర దేవదాయ ధర్మదాయ ప్రిన్సిపల్ సెక్రెటరీ శైలజా రామయ్యర్‌కు వినతి పత్రాన్ని అందించారు.ఈ సందర్భంగా ప్రిన్సిపల్ సెక్రెటరీ సానుకూలంగా స్పందించి దేవదాయ డీఈ రమేష్‌కు ఆలయ వివరాలు అందించాలని ఆదేశించారు.ఈ సందర్భంగా గ్రామస్థులు సర్పంచ్,ఉప సర్పంచ్ లను అభినందించారు.

# పోలీస్ స్టేషన్ ఆకస్మిక తనిఖీ చేసిన వరంగల్ సిపి



**ప్రజాపక్షం/వరంగల్ క్రైమ్ :** రఘునాథ్ పల్లి పోలీస్ స్టేషన్ వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ శుక్రవారం ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా,పోలీస్ స్టేషన్ ప్రాంగణాన్ని పరిశీలించి, రికార్డ్ రూమ్, స్టేషన్ రైటర్ రూమ్, రిసెప్షన్ సెంటర్ మరియు ఇతర విభాగాలను తనిఖీ చేసి, వాటిని తగిన విధంగా సంరక్షించుకోవాలని సూచించారు.అనంతరం పోలీస్ స్టేషన్ పరిధిలోని నేరాల రేటు, రోడ్డు ప్రమాదాలు, చోరీ కేసులు, నమోదైన కేసుల పురోగతి పై సీపీ ఆరా తీశారు. అధికారులు, సిబ్బంది పనితీరును మరింత మెరుగు పరుచుకుని చేపట్టాల్సిన విధి విధానాలపై సంబంధిత స్టేషన్ ఎస్ఐ, సర్కిల్ ఇన్స్ స్పెక్టర్ తగిన సూచనలు చేశారు. ప్రధానంగా ప్రస్తుతం రఘునాథ్ పల్లి మండలం దాని పరిసర ప్రాంతాలలో పెద్దపులి సంచరిస్తున్న నేపథ్యంలో, ప్రజలను అప్రమత్తం చేసి, ఎటువంటి ప్రాణ నష్టం లేదా ఆస్తినష్టం జరగకుండా ఫారెస్ట్ సిబ్బందితో సమన్వయం చేసుకొని తగిన జాగ్రత్త చర్యలు తీసుకోవాలని సీపీ గారు ఆదేశించారు. ఈ సందర్భన కార్యక్రమంలో ఘన్పూర్ ఏసీపీ భీం శర్మ, సర్కిల్ ఇన్స్ స్పెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, రఘునాథ్పల్లి ఎస్. ఐ నరేష్‌తో పాటు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## బస్టాండ్ బోరుకు మోక్షం

**ప్రజాపక్షం/తరిగొప్పుల:** తరిగొప్పుల గ్రామ ఒకటో వార్డు ప్రజలకు ఇచ్చిన మాటను ఆ వార్డు అభ్యర్థి చెన్నూరి మహిపాల్ నిలబెట్టుకున్నారు. బస్టాండ్ సమీపంలో గత కొన్ని సంవత్సరాలుగా మట్టితో నిండిపోయి నిరుపయోగంలా మారిన బోరును ఆయన స్వయంగా చొరవ తీసుకుని శుభ్రం చేయించారు. ఎన్నికల సమయంలో ఆయన ఇచ్చిన మాట ప్రకారం ప్రత్యేకంగా బోర్ బండిని తెప్పించి బోర్ క్లీనింగ్ చేయించారు. మాట తప్పని నాయకునిగా మహిపాల్‌ను స్థానికులు అభినందించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ అర్జుల జ్యోతి మధుసూధన్ రెడ్డి, వార్డు మెంబర్ రమ్య జంపన్న, గ్రామ నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

## అభివృద్ధిని చూసి కాంగ్రెస్‌ను ఆదరించాలి

**కేసముద్రం/ప్రజాపక్షం:** కేసముద్రం మున్సిపాలిటీలో జరుగుతున్న అభివృద్ధిని చూసి కాంగ్రెస్‌ను ఆదరించి కాంగ్రెస్ అభ్యర్థులను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కేసముద్రం వ్యవసాయ మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి ప్రజలను కోరారు. కేసముద్రం మున్సిపల్ పరిధిలోని 7వ వార్డు అభ్యర్థి రడం శ్రీనివాస్ తరుపున శుక్రవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కేసముద్రం మున్సిపల్ పరిధిలో కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న రోడ్లు విస్తీర్ణం, ఆర్టీసి బస్టాండ్, ప్రభుత్వ ఆసుపత్రి, మున్సిపాలిటి కార్యాలయం తదితర అభివృద్ధి కార్యక్రమాలను వివరిస్తూ హస్తం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ ప్రచారంలో కాంగ్రెస్ అభ్యర్థి రడం శ్రీనివాస్, సీనియర్ నాయకులు బండారు దయాకర్, కదిర శ్రీనివాస్, జన్ను తులసమ్మ, సుజాత, అనసూయ, అఫ్జల్, అమీర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రచార రథ ఛోదకులు ఎన్నికల నియమావళిని పాటించాలి: సిఐ

**కేసముద్రం/ప్రజాపక్షం:** కేసముద్రం మున్సిపాలిటీలో జరుగనున్న ఎన్నికలకు పోటీ చేసే అభ్యర్థుల తరుపున ఏర్పాటు చేసిన ప్రచార రథాలను నడిపే డ్రైవర్లు ఎన్నికల నియమాలను తప్పక పాటించాలని కేసముద్రం సిఐ సత్యనారాయణ తెలిపారు. శుక్రవారం మున్సిపల్ కేంద్రంలో ఎన్నికల ప్రచార రథ ఛోదకులు పాటించాల్సిన నియమ నిబంధనలను వివరించారు. ప్రచార వాహనాలను ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు తిప్పాలని, డీజెలో మైకులు ఎక్కువగా ఉండకుండా ఒకటి మాత్రమే ఉండాలని, ప్రజలకు ఆటంకం కలుగకుండా తిరగాలని సూచించారు. సిఐతో పాటు ఎస్ఐలు క్రాంతికిరణ్, నరేష్, ఏఎస్ఐ సదయ్య, కానిస్టేబుల్లు రాజు, నరేష్, వెంకన్న, రాంజీ, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

## కల్లుగీత కార్మికుల సమస్యలపై సమరభేరి మోగిస్తాం



**ప్రజాపక్షం/గోవిందరావుపేట:** ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రభుత్వం కల్లుగీత కార్మికులకు అనేక హామీలు ఇచ్చిందని రెండు సంవత్సరాలు పూర్తయిన ఇప్పటివరకు ఒక హామీ కూడా నెరవేర్చకపోవడం దుర్మార్గమైన చర్య అని కల్లుగీత కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బుర్ర శ్రీనివాస్ గౌడ్ ఆరోపించారు గోవిందరావుపేట మండలం పసర రాంపూర్ తాటి వనంలో నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆవిష్కరించడం జరిగింది ఈ సందర్భంగా హాజరైన బుర్ర శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ మూడు సంవత్సరాల పెండింగ్ లో ఉన్న ఎక్స్‌గ్రేషియాలను తాడి కార్పొరేషన్ చెక్కులను కూడా తక్షణమే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఏజెన్సీ ఏరియాలో రద్దు చేసిన సోసైటీలను పునరుద్ధరణ చేయాలని అన్నారు గత మూడు సంవత్సరాలుగా 50 సంవత్సరాల నిండిన కల్లుగీత కార్మికులకు పెన్షన్ సైట్ ఓపెన్ చేయకుండా పెన్షన్ రాకపోవడంతో గీత కార్మికులు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు ప్రతి గీత కార్మికునికి టూ వీలర్ బైక్ ఇవ్వాలని వారి డిమాండ్ చేశారు పది లక్షలు ఎక్స్‌గ్రేషియా జీవో తక్షణమే విడుదల చేయాలని వారు అన్నారు కల్లు గీత కార్మికుల సమస్యల పైన ప్రభుత్వ నిర్లక్ష్యం ను న నిరసిస్తూ ఈ నెల 17న చలో ఇంద్ర పార్క్ నిరాహార దీక్ష పెట్టడం జరిగిందని అప్పటికి ప్రభుత్వం తీర్చకపోతే చలో అసెంబ్లీ కార్యక్రమం చేపడతామని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో సోసైటీ అధ్యక్షులు జక్కురాజు గౌడ్, మసుధాకర్ గౌడ్ బుర్ర వెంకన్న గౌడ్, పూజారి సారంగం గౌడ్, బుర్ర వెంకన్న గౌడ్, షణ్ముఖ గౌడ్ జక్కు మొగిలి గౌడ్ కక్కెర్ల శ్రీనివాస్ గౌడ్, రవీందర్ గౌడ్ తో పాటుపాల్గొన్నారు.

## కెసిఆర్ ఆనవాళ్లను ఎవరూ చెరిపేయలేరు



**ప్రజాపక్షం/భూపాలపల్లి :** తెలంగాణ రాష్ట్ర సాధకుడు కెసీఆర్‌ని ఆయన ఆనవాళ్ల ను ఎవరు చెరిపెయ్యలేరని అది ఎవరితరం కాదని మాజీ స్పీకర్, శాసనమండలి ప్రతిపక్షనేత సిరికొండ మధుసుదనాచారి అన్నారు. మున్సిపల్ ఎన్నికల సందర్భంగా భూపాలపల్లిలో పర్యటించిన ఆయన శుక్రవారం విలేఖర్ల సమావేశంలో మాట్లాడారు. ఒక విజన్‌తో డైనాసోర్లు, పులులు తిరిగే భూపాలపల్లిని బీఆర్ఎస్ పాలనలో కెసీఆర్ నాయకత్వాన జిల్లా కేంద్రంగా తీర్చిదిద్దామని అన్నారు. భూపాలపల్లి అభివృద్ధికి రూ.1000కోట్లు పెట్టి జిల్లా కావల్సిన అన్ని మౌళికవసతుల కల్పణకు కృషిచేమ్మని అన్నారు. ఇచ్చిన మామీలు నెరవవేర్చని సిఎం భూపాలపల్లికి ఓట్లు దండు కునేందుకు వస్తున్నారని, ఏ పనులు చేయకుండానే మున్సిపల్‌లో 90శాతం సీట్లు సాదిస్తామని కాంగ్రెస్ చెబుతుందని, గడిచిన రెండున్నర ఏళ్లలో ఏ పనులు చేయని వారికి ఓట్లు వేస్తే రాబోయే కాలంలో ప్రజలకు అభివృద్ధిలో గుండు సున్న చేస్తారని, ప్రజలు అన్ని పరిస్థతితులను గమనించి అన్ని విధాల మెజారిటీగా అభివృద్ధి చేసిన వారికి పట్టం కట్టాలని భూపాలపల్లి ప్రజలను కోరారు. భూపాలపల్లి జిల్లాగా సమగ్ర స్వరూపం మార్చిన బిఆర్ఎస్ పార్టీ నిలిపిన మున్సిపల్ అభ్యర్థులకు కారు గుర్తుకు ఓటేసి అధిక మెజార్టీతో గెలిపించాలని ఆకాంక్షించారు. ఈ సమావేశంలో మున్సిపల్ మాజీ చైర్పర్సన్ బండారి సంపూర్ణ రవి, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## అనూషను అధిక మెజార్టీతో గెలిపించాలి



**ప్రజాపక్షం/భూపాలపల్లి :** కాంగ్రెస్ పార్టీ, సిపిఐ, పార్టీలు బలపరిచిన సిపిఎం అభ్యర్థి అనూషను అధిక మెజార్టీతో గెలిపించాలని కాంగ్రెస్, సిపిఐ, సిపిఐ(ఎం) నాయకులు కోరారు. శుక్రవారం భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని 27 వ వార్డు లోని హైటెక్ కాలనీ, జయశంకర్ కాలనీ, పైలట్ కాలనీ,సత్తార్ నగర్, జవహర్ నగర్ కాలనీలో విస్తృత ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి ఓటర్లను కలుస్తూ సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుకే ఓటు వేయాలని అభ్యర్థించారు.

**ఎర్రం అనూషకు మద్దతు తెలిపిన జర్నలిస్టులు**

27వ వార్డు నుండి కాంగ్రెస్, సిపిఐ, సిపిఎం ఉమ్మడి అభ్యర్థిగా మున్సిపల్ ఎన్నికల్లో పోటీ చేస్తున్న ఎర్రం అనూష సతీష్ దంపతులకు కాకతీయ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో జర్నలిస్టులు సంపూర్ణ మద్దతు ప్రకటించారు. జిల్లాలో సీనియర్ జర్నలిస్టుగా పనిచేస్తున్న ఎర్రం సతీష్ అనూష లు మున్సిపల్ ఎన్నికల్లో పోటీ చేస్తున్న సందర్భంగా యూనియన్లకు అతీతంగా మద్దతు తెలపడం జరిగిందని జర్నలిస్టులు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ (ఎం) జిల్లా కార్యదర్శి బందు సాయిలు, సిపిఐ జిల్లా సమితి సభ్యురాలు కొరిమి సుగుణ, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పైడిపల్లి రమేష్, కంకట రాజవీర్, కాంగ్రెస్ మహిళా పట్టణ అధ్యక్షులు కడారి మాలతి, నాయకులు రాజేష్, బంటుపల్లి పాల్గుణ, మాటేటి పద్మ,బొక్క భాస్కర్, 27వ వార్డు అధ్యక్షులు బంటుపల్లి మురళి, వార్డు ఇన్చార్జి ముత్యాల రాజయ్య,మంతెన సన్నీ, కాంగ్రెస్, సిపిఐ, సిపిఐ (ఎం) నాయకులు, వార్డు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## అక్రిడిటేషన్ కార్డుల జారీకి ఆన్‌లైన్‌లో దరఖాస్తులు ఆహ్వానం: కలెక్టర్

**ప్రజాపక్షం/జనగామ టౌన్:** సమాచార పౌర సంబంధాల శాఖ ఆధ్వర్యంలో 202628 సంవత్సరానికి జర్నలిస్టుల అక్రిడిటేషన్ కార్డుల జారీకోసం ఆన్‌లైన్ దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు జిల్లా అక్రిడిటేషన్ కమిటీ చైర్మన్, కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. యాజమాన్యాల ద్వారా పంపిన పేర్లలో ఉన్న జర్నలిస్టులు సమాచార పౌర సంబంధాల శాఖ అధికారిక వెబ్‌సైట్ ఐపీఆర్.తెలంగాణ.గౌ.ఇన్ ద్వారా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఈ నెల 9వ తేదీ నుంచి సమర్పించాలన్నారు. అర్హులైన జర్నలిస్టులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కలెక్టర్ సూచించారు.

## విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను సాధించాలి

**ప్రజాపక్షం/బచ్చన్నపేట:** విద్యార్థులు క్రమశిక్షణ, పట్టుదలతో చదవి ఉన్నత లక్ష్యాలను సాధించాలని ఆదిరెడ్డి అకాడమీ చైర్మన్ కల్నల్ డా. సి నరేందర్‌రెడ్డి అన్నారు. మండలంలోని దబ్బగుంటపల్లి ప్రాథమికోన్నత పాఠశాలకు కల్నల్ సహాయంతో రూ.4లక్షల 50వేల విలువైన 10 కంప్యూటర్లకు కరెంట్ స్విచ్ బోర్డులు, పూర్తి స్థాయిలో విద్యుత్ కనెక్షన్, 2 ఫ్యాన్లు, 8 కంప్యూటర్లకు సరిపడ ఫర్నీచర్, ఫ్లోర్ మ్యాట్, కంప్యూటర్ గదికి రంగులు వేయడం, తదితర పనులను చేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంఈవో వెంకట్ రెడ్డి, డా. నరేందర్‌రెడ్డి, అమీర్, కనకయ్య, దీక్షిత, మమత, విష్ణుకుమార్, సుధీర్‌రెడ్డి, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## నవసమాజ భవిష్యత్ విద్యార్థుల చేతుల్లోనే ఉంది

**ప్రజాపక్షం/దేవరుప్పుల:** నవసమాజ భవిష్యత్ విద్యార్థుల చేతుల్లోనే ఉందని సర్పంచ్ పెద్ది కృష్ణమూర్తి గౌడ్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని జిల్లా ప్రజాపరిషత్ సెకండరీ పాఠశాలలో సర్పంచ్ పెద్ది కృష్ణమూర్తి గౌడ్ సహకారంతో పదో తరగతి చదువుతున్న విద్యార్థులకు వార్షిక పరీక్ష కోసం గణిత, ఫిజికల్ సైన్స్ మెటీరియల్స్‌ను పంపిణి చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ప్రజా సేవ కోసం ప్రజలు సర్పంచ్‌గా తనను గెలిపించారని, నవ సమాజ భవిష్యత్ విద్యార్థుల చేతుల్లోనే ఉందన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం విష్ణువర్ధన్‌రెడ్డి, ఉపాధ్యాయులు శ్రీనివాసచారి, శ్రీనివాస్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## సమస్యలు పరిష్కరించాలంటూ వినతి

**ప్రజాపక్షం/జఫర్‌గడ్:** మండలంలోని తమ్మడపల్లి జి గ్రామంలో శుక్రవారం సీపీఐ పార్టీ గ్రామ కమిటీ ఆద్వర్యంలో ఉప సర్పంచ్ ముక్కెర రాజుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీపీఐ గ్రామ కార్యదర్శి వడ్లకొండ సుధాకర్ మాట్లాడుతూ 9వ వార్డులో పైప్‌లైన్ పగిలి సుమారు రెండు నెలలుగా నీరు వృథా పోవడమేగాకుండా తాగునీరు కలుషితమవుతున్నా సర్పంచ్, ఉప సర్పంచ్, పంచాయితి అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో అదే నీటిని గ్రామస్థులు తాగడంతో ప్రజలు అనారోగ్యం పాలవుతున్నారని ఆవేధన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా తక్షణమే సమస్యలను పరిష్కరించాలన్నారు. లేదంటే ప్రజలను సమీకరించి సీపీఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున పోరాటాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల రైతు సంఘం అధ్యక్షుడు ఎండీ యాకూబ్ పాషా, గ్రామ కమిటీ సభ్యులు అజయ్, విష్ణు, పెద్ద రాములు, ఎల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ప్రాణ, ఆస్తి నష్టం జరుగకుండా తగిన చర్యలు

**ప్రజాపక్షం/రఘునాథపల్లి:** మండలంలోని పరిసర ప్రాంతాలలో పెద్దపులి సంచరిస్తున్న నేపథ్యంలో ప్రజలను అప్రమత్తం చేసి ప్రాణ నష్టం, ఆస్తి నష్టం జరుగకుండా ఫారెస్ట్ అధికారులను సమన్వయం చేసుకుని తగిన జాగ్రత్త చర్యలు తీసుకోవాలని వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీతి సింగ్ ఆదేశించారు. శుక్రవారం సీపీ ఆకస్మిక తనిఖీలలో భాగంగా మండల కేంద్రంలోని స్థానిక పోలీస్ స్టేషన్‌కు చేరుకుని స్టేషన్ ప్రాంగణాన్ని కలియతిరుగుతూ పరిశీలించారు. అనంతరం స్టేషన్ పరిధిలోని క్రైమ్ రేట్, రోడ్డు ప్రమాదాలు, ప్రాపర్టీ ఆఫెన్స్‌ల డిటెక్షన్‌ను మరింత మెరుగుపరిచే విధానాలపై పోలీసులకు ఆయన తగిన సూచనలు చేశారు. ఈ తనిఖీలలో స్టేషన్‌ఘనపూర్ ఏసీపీ భీమ్ శర్మ, రూరల్ సీఐ ఎడవెల్లి శ్రీనివాస్‌రెడ్డి, ఎస్ఐ నరేష్ యాదవ్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## 12న కార్మిక దేశ వ్యాప్త సమ్మె




**ప్రజాపక్షం/హనుమకొండ :** ఈ నెల 12న జరిగే కార్మిక దేశ వ్యాప్త సమ్మెను విజయవంతం చేద్దామని ప్రభుత్వ మాజీ చీఫ్ విప్, మాజీ శాసనసభ్యులు, బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్ కోరారు. వివిధ కార్మిక సంఘాల ఉమ్మడి సన్నాహక సమావేశాన్ని హనుమకొండ అశోక కన్వెన్షన్ నందు శుక్రవారం నిర్వహించగా ఈ కార్యక్రమానికి దాస్యం వినయ్ భాస్కర్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన 4 లేబర్ కోడ్స్ ను రద్దు చేయాల్సిందే అని డిమాండ్ చేశారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం రైతు, కార్మిక, ఉద్యోగుల హక్కులను కాలరాస్తోందని విమర్శించారు. కార్మికులకు, ఉద్యోగులకు పని భారం పెంచి, వేతనాలు తగ్గించి శ్రమ దోపిడీ చేసేందుకు పెట్టుబడిదారుల కుట్రలకు కేంద్రం వత్తాసు పలుకుతూ నాలుగు లేబర్ కోడ్స్‌ను తీసుకొచ్చిందని వివరించారు. రైతుల స్ఫూర్తితో కార్మికులు హక్కుల సాధన కోసం ఉద్యమిద్దామని పిలుపునిచ్చారు. అసంఘటిత, సంఘటిత కార్మిక సంఘాలన్ని కలిసి ఫిబ్రవరి 12న నిర్వహించే దేశ వ్యాప్త సమ్మెలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి రాగుల రమేష్, నాయకులు బొట్ల చక్రపాణి, జి.ప్రభాకర్ రెడ్డి,పుల్ల అశోక్, బీఆర్టీయూ, టీఎస్టీయూసీ, ఐఎఫ్టీయూ, ఏఐసీటీయూ నాయకులు ఐ.క్రిష్ణ,గంగుల దయాకర్, మహమూదీ, నాయిని రవి, ఎం.శ్రీనివాసరావు, రాజేందర్, కస్తూరి రవి, మామిడి శ్యామ్ సుందర్,ఇంజాల మల్లేషం, బి.మహేష్, బి.సంతోష్, రాజేశ్వరి, శశిధర్ రెడ్డి, ఇస్మాయిల్, ఈసంపల్లి సంజీవ, సుధాకర్, శివకుమార్, వివిధ కార్మిక సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## కెయులో నేడు మెగా జాబ్ మేళా

**ప్రజాపక్షం/హనుమకొండటౌన్:**వరంగల్ పశ్చిమ నియోజకవర్గ క్యాంప్ ఆఫీస్ నందు కే.యూ ప్లేస్‌మెంట్ సెల్, హైదరాబాద్ మేజిక్ బస్ ఫౌండేషన్ సంయుక్తంగా హైదరాబాద్ లో "సి.ఐ.ఎస్ టెక్నాలజీ ప్రైవేటు లిమిటెడ్ ఆధ్వర్యంలో నేడు ఫిబ్రవరి 7వ తేదీ (శనివారం) ఉదయం 10:30 నుండి సాయంత్రం 5:30 వరకు మెగా జాబ్ మేళా కేయూ ఆడిటోరియంలో నిర్వహిస్తున్నట్టు విశ్వవిద్యాలయ ప్లేస్‌మెంట్ సెల్ సంచాలకులు డాక్టర్ చిర్ర రాజు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్ ను రాష్ట్ర యువజన కాంగ్రెస్ నేత విష్ణువర్ధన్ రెడ్డి చేతుల మీదుగా ఆవిష్కరించారు.జాబ్ మేళా 2023, 2024, 2025 డిగ్రీ, బీటెక్ పూర్తయిన వారు మరియు 2026 సంవత్సరాలలో పాస్ అవుట్ ఏనీ గ్రాడ్యుయేట్స్ విద్యార్థులందరికీ అవకాశం ఉంటుంది అని, ఎంపిక అయిన అభ్యర్థులు హైదరాబాద్ కేంద్రంలో పనిచేయాల్సి ఉంటుంది.మొత్తం 650 మంది అభ్యర్థులను ఎంపిక చేసుకునే విధంగా ఈ మెగా జాబ్ మేళా నిర్వహించబడుతుంది. ఎంపికైన వారికి వెంటనే నియామక ఉద్యోగ పత్రం ఉచితంగా ఇవ్వబడుతుంది కాబట్టి సదవకాశాన్ని ఉపయోగించుకోవాలని డాక్టర్ చిర్ర రాజు తెలిపారు. ఈ పోస్టర్ విడుదల కార్యక్రమంలో ఇంజనీరింగ్ కళాశాల ప్లేస్‌మెంట్ ఆఫీసర్లు డాక్టర్ సంతోష్, బొల్లం కిరణ్, మేజిక్ బస్ ఫౌండేషన్ బాధ్యులు రాకేష్ ల్యాదేల్ల, నందేశ్వర్ పాల్గొన్నారు.

## కాంగ్రెస్ మాయ మాటలను నమ్మొద్దు



**ప్రజాపక్షం/పరకాల :** పరకాల మున్సిపాలిటీ ఎన్నికల నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకుల మాయ మాటలను ప్రజలు ఎట్టి పరిస్థితుల్లోనూ నమ్మవద్దని పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి పిలుపునిచ్చారు. హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చి, ఒక్క హామీ కూడా నెరవేర్చని కాంగ్రెస్ నాయకులు ఇప్పుడు ఓట్ల కోసం ప్రజల వద్దకు వస్తే, తగిన గుణపాఠం చెప్పాలని ఆయన అన్నారు. పరకాల పట్టణ పరిధిలోని 1, 2, 13 వార్డుల్లో బిఆర్ఎస్ అభ్యర్థుల గెలుపు కోసం చల్లా ధర్మారెడ్డి, మున్సిపాలిటీ ఎన్నికల కోఆర్డినేటర్,రాష్ట్ర మాజీ చైర్మన్ కేతిరెడ్డి వాసుదేవ రెడ్డి,పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ.."పరకాల అభివృద్ధి బిఆర్ఎస్ హయాంలోనే జరిగింది. మున్సిపాలిటీ హోదా, మౌలిక వసతులు, సంక్షేమ పథకాలు అన్నీ బిఆర్ఎస్ పాలనలోనే వచ్చాయి. కాంగ్రెస్ పాలనలో మాత్రం ప్రజలకు మోసమే మిగిలింది" అని విమర్శించారు.పరకాల భవిష్యత్తు బిఆర్ఎస్‌తోనే సాధ్యమని, ఈ ఎన్నికల్లో గులాబీ జెండాను గెలిపించి పరకాల గడ్డపై మరోసారి బిఆర్ఎస్ సత్తా చాటాలని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పట్టణ నాయకులు, వార్డు అభ్యర్థులు, మహిళా నాయకులు, యువజన విభాగం నాయకులు, పెద్ద సంఖ్యలో పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఉదయం పూట పొగమంచు దుప్పట్లోనే పలు గ్రామాలు



**ప్రజాపక్షం/నెక్కొండః** నెక్కొండ మండలంలో జనవరి మకర సంక్రాంతి వెళ్ళిపోయినా చలి తీవ్రత మాత్రం తగ్గడం లేదు. సాధారణంగా ఈ కాలానికి ఉష్ణోగ్రతలు క్రమంగా పెరిగి వాతావరణం సాధారణ స్థితికి రావాల్సి ఉండగా, నెక్కొండ మండలంలోని పనికర, నెక్కొండ, చంద్రుగొండ, దీక్షకుంట తదితర పలు గ్రామాలు ప్రతి రోజు ఉదయం వేళ ఇంకా పొగ మంచు దుప్పట్లోనే కనిపిస్తున్నాయి. ఉదయం 6...8 గంటల వరకు గ్రామ వీధులు, పంట పొలాలు, రహదారులు దట్టమైన పొగ మంచుతో కమ్ముకుపోతున్నాయి. దూరం కనిపించక వాహనదారులు, ద్విచక్ర వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా పాఠశాలలకు వెళ్లే విద్యార్థులు పొలాల బాట పట్టే రైతులు చలి తీవ్రతతో వణికిపోతున్నారు. ఈసారి చలి సాధారణం కంటే ఎక్కువ రోజులు కొనసాగడం పట్ల గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వాతావరణంలో చోటు చేసుకుంటున్న మార్పులు, ఉష్ణోగ్రతల అసాధారణ మార్పులు దీనికి కారణమా? లేదా పర్యావరణ అసమతుల్యత ఫలితమా? అన్న ప్రశ్నలు ప్రజల్లో వినిపిస్తున్నాయి. పొగ మంచు కారణంగా పంటలపై కూడా ప్రభావం పడే అవకాశం ఉందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా కూరగాయ పంటలు, చిన్న మొక్కలు చలితో నష్టపోయే పరిస్థితి ఉందని చెబుతున్నారు. ఉదయం వేళ పొగ మంచు తొలిగే వరకు గ్రామ జీవనం నెమ్మదిగా సాగుతుండడం నెక్కొండ మండలంలో నిత్య దృశ్యంగా మారింది. ఇలాంటి పరిస్థితుల్లో వాతావరణ శాఖ నుండి స్పష్టమైన హెచ్చరికలు, సూచనలు ఇవ్వాల్సిన అవసరం ఉందని, అలాగే ప్రజలు చలికి తగిన జాగ్రత్తలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

## ఎవివి పాఠశాల విద్యార్థులకు పరీక్షా ప్యాడ్‌ల బహుకరణ



**ప్రజాపక్షం/ఖిలా వరంగల్:** ఏవివి ఉన్నత పాఠశాల విద్యార్థులకు ముకాంబికా వరంగల్ ఫౌండేషన్ ద్వారా స్థానిక వరంగల్ వాస్తవ్యులు సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ వేమిశెట్టి ప్రభు కుమార్ దంపతులు పరీక్షా ప్యాడ్‌లను బహుకరించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రభు కుమార్ మాట్లాడుతూ విద్యార్థులు ఈ పరీక్షా ప్యాడ్‌లను ఉపయోగించుకొని పరీక్షలలో విజయం సాధించాలని కోరారు. పాఠశాల ప్రిన్సిపాల్ డాక్టర్ భుజేందర్ రెడ్డి, విద్యా సలహాదారులు వాసుదేవులు, ఏవివి విద్యాసంస్థల శాశ్వత సభ్యులు చందా శ్రీకాంత్ తదితరులు మాట్లాడుతూ వేమిశెట్టి ప్రభుకుమార్ గత సంవత్సరం విద్యార్థులందరికి నోటు పుస్తకాలు పంపిణీ చేయడమే కాకుండా పాఠశాల నూతన భవన నిర్మాణంలో భాగంగా ఒక తరగతి గది నిర్మాణానికి గాను రూ. ఐదు లక్షల విరాళం అందజేసి నేడు మీ విద్యార్థులకు పరీక్షా ప్యాడ్‌లను బహుకరించినందుకు గాను వారికి వారి కుటుంబ సభ్యులకు పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయ బృందం, విద్యార్థుల పక్షాన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రభుకుమార్ సతీమణి హిమబిందు, వారి కుటుంబ సభ్యులు కుక్కడపు కుసుమ, భాగ్యరేఖ, దొడ్డా రమేష్ కుమార్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఉద్యోగాన్వేషకుల నుంచి పారిశ్రామిక వేత్తలుగా ఎదగాలి



**ప్రజాపక్షం/కేయూక్యాంపస్:** "ఉద్యోగాన్వేషకుల నుంచి ఉద్యోగార్థులుగా, పారిశ్రామికవేత్తలుగా, ఇన్నోవేటర్లుగా" కాకతీయ విశ్వవిద్యాలయ విద్యార్థులు ఎదగాలని కేయూ వైస్ ఛాన్సలర్ ఆచార్య కే. ప్రతాప్ రెడ్డి పేర్కొన్నారు. కాకతీయ విశ్వవిద్యాలయం – హైదరాబాద్ టి.హబ్ సంయుక్త నిర్వహణలో విశ్వవిద్యాలయ ఆడిటోరియంలో ఉదయం నిర్వహించిన "ఓరియంటేషన్ సెషన్"లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఉద్యోగాన్వేషకుల నుంచి పారిశ్రామికవేత్తలుగా ఎదగాలనే స్పష్టమైన లక్ష్యంతో విద్యార్థులు ముందుకు సాగాలని సూచించారు. ఆ దిశగా విద్యార్థుల లక్ష్య సాధనకు టి.హబ్, కే.హబ్‌లు శిక్షణ, అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతున్నాయని, ఇందుకు సంబంధించిన అవగాహనా ఒప్పందాలు కూడా కుదుర్చుకున్నట్లు తెలిపారు. రానున్న రెండేళ్లలో విద్యార్థులు ఏ స్థానంలో ఉండాలి, తదనుగుణంగా వారి ఆలోచనలు ఎలా ఉండాలి అనే అంశాలపై దృష్టి సారిస్తూ, ఇన్నోవేషన్, ఇంక్యుబేషన్, స్టార్ట్ అప్స్ స్థాపనకు టి.హబ్, కే.హబ్‌లు సమగ్ర శిక్షణ అందించనున్నట్లు చెప్పారు. ప్రతి ఒక్క విద్యార్థి ప్రారంభంలో సాధారణ వ్యక్తులుగానే ఉంటారని, కానీ వారి లక్ష్యాలు, నిబద్ధత, అంకితభావమే వారిని అసాధారణ వ్యక్తులుగా మారుస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో హైదరాబాద్ టి. హబ్ ప్రతినిధులు చైతన్య శ్రవణ, ఎ. సిద్ధార్థ, కిరణ్ తో పాటు విశ్వవిద్యాలయ అధికారులు, బోధనా, బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## టిఫిన్ సెంటర్స్ ఓనర్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఎన్నిక



**ప్రజాపక్షం/ఖిలా వరంగల్:** వరంగల్ అండర్ రైల్వే గేట్ ప్రాంతంలోని శంభునిపేట, రంగశాయిపేట హోటల్ యజమానులు టిఫిన్ సెంటర్స్ ఓనర్స్ అసోసియేషన్‌ను ఏర్పాటు చేసి నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. శుక్రవారం శంభునిపేట కార్యసిద్ధి హనుమాన్ దేవాలయంలో కందికొండ జనార్ధన్ ఆధ్వర్యంలో హోటల్ యజమానులు సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పలు విషయాలను చర్చించి టిఫిన్ సెంటర్స్ యజమానులు అంతా కలిసి అసోసియేషన్ ఏర్పాటుచేయాలని నిర్ణయించుకున్నారు. ఇందులో భాగంగా టిఫన్ సెంటర్స్ ఓనర్స్ అసోసియేషన్ అధ్యక్షుడిగా కందికొండ జనార్ధన్, ప్రధాన కార్యదర్శిగా చాపల నాగరాజు, కోశాధికారిగా కుసుమ రాజ సమ్మయ్య, ఉపాధ్యక్షురాలుగా గోనెల సుజాత, ఒకటేశ్వర్‌రావు, తోట రాజేందర్, అడప రఘు, ఆర్గనైజర్లుగా ఖాదర్, అనిల్, రమేష్, రాజు, మహేందర్‌లు ఎన్నికయ్యారు.

## జిల్లా యువజనోత్సవాలలో విద్యార్థినీల ప్రతిభ

**ప్రజాపక్షం/నర్సంపేట :** ఎన్ఎస్ఎస్ జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్) ఆధ్వర్యంలో హన్మకొండలోని ఆర్ట్స్‌సైన్స్ కాలేజీలో జరిగిన యువజనోత్సవాలలో అత్యంత ప్రతిభ కనబర్చిన విద్యార్థులు బహుమతులను సాధించినట్లు బాలాజీ మహిళా డిగ్రీకళాశాల ప్రిన్సిపాల్ మోర్తాల రామ్‌రాజ్ తెలిపారు. అనంతరం విద్యార్థులను ప్రశంసా పత్రాలను అభినందించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థినీలు చదువుతోపాటు క్రీడా సాంస్కృతికరంగాలలో కూడా రాణించాలని, దేశాభివృద్ధిలో భాగస్వామ్యం కావాలన్నారు. త్వరలో కాకతీయ యూవర్సిటిలో జరిగే యూనివర్సిటి స్థాయి లో జరిగే పోటీలలో తమ కళాశాల విద్యార్థినీలు వరంగల్ జిల్లా స్థాయి నుండి ప్రాతినిధ్యం వహించినున్నట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ శ్రీనివాస్, అధ్యాపకులు సురేష్, రవీందర్, రాజ్‌కుమార్, ప్రవీణ్, శేషులతో పాటు విద్యార్థినులు పాల్గొన్నారు.

## బస్సుల వైపే ఆశగా చూస్తున్న ఆటో కార్మికులు

**ప్రజాపక్షం/నెక్కొండ:** వరంగల్ జిల్లా నెక్కొండ మండలంలో ఇటీవల కాలంలో రోజులుగా ఆటో కార్మికుల జీవన పోరాటం కళ్ల ముందే కనిపిస్తోంది. బస్సులు ఆగగానే వాటి చుట్టు ఆటోలు చేరి ఎక్కడికి పోవాలి? అంటూ ప్రయాణికులను అడుగుతున్న దృశ్యం వారి ఉపాధి పరిస్థితిని ప్రతిబింబిస్తోంది. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం పథకం, మేడారం అనంతరం ప్రయాణాలు తగ్గుదల కారణంగా ఆటో కార్మికులకు రోజు వారీ కిరాయిలు దొరకని పరిస్థితి నెలకొంది. రోజంతా ఆటో నడిపినా ఇంధన ఖర్చులు కూడా రాకపోతున్నాయని పలువురు కార్మికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కుటుంబ పోషణ పూర్తిగా ఈ వృత్తిపైనే ఆధారపడి ఉండడంతో జీవనం గడపడం కష్టంగా మారిందని చెబుతున్నారు. ప్రజలకు మేలు చేసే పథకాలు అవసరమే కానీ, వాటి ప్రభావంతో నష్టపోతున్న వర్గాలపైన ప్రభుత్వం దృష్టి పెట్టాలనే అభిప్రాయం వినిపిస్తోంది. ఆటో కార్మికులకు ప్రత్యామ్నాయ ఉపాధి అవకాశాలు, సంక్షేమ పథకాలు లేదా ప్రత్యేక రాయితీలు కల్పించే దిశగా ప్రభుత్వం, అధికారులు ఆలోచించాల్సిన అవసరం ఉందని స్థానికులు సూచిస్తున్నారు. బస్సుల వద్దే ఆశగా చూస్తున్న ఆటో కార్మికుల కష్టాలకు మౌన సంకేతంగా మారాయి.

## కంఠాత్మకూర్ జాతర హుండీలో రూ. 2,31,981 జమ

**ప్రజాపక్షం/నడికూడ :** హనుమకొండ జిల్లా నడికూడ మండల పరిధిలోని కంఠాత్మకూర్ గ్రామ శివారులో జరిగిన మినీ మేడారం సమ్మక్క సారలమ్మ జాతర ఘనంగా నిర్వహించగా తల్లుల గద్దెల వద్ద 12 హుండీలను ఏర్పాటు చేయగా భక్తులు వేసిన కానుకలను గ్రామ పంచాయతీ నందు హుండీలను లెక్కింపు చేయగా సమ్మక్క దేవత హుండీలో 1,09,978, సారలమ్మ దేవత హుండీలో 1,01,221, నాగమ్మ దేవత హుండీలో 14,887,ఇతర ద్వారా వచ్చినవి 5,895 రాగా మొత్తం 2,31,981 నగదు వచ్చినట్లు హుండీలో వచ్చిన వెండిని హుండీలోనే వేసినట్లు జాతర కమిటీ చైర్మన్ మంద ధనుంజయ తెలిపారు.

# క్రీడలతో సంపూర్ణ ఆరోగ్యం

## చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

**ప్రజాపక్షం/చొప్పదండి :** క్రీడలతో సంపూర్ణ ఆరోగ్యంతో పాటు శారీరక దారుఢ్యం చేకూరుతుందని చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అన్నారు. శుక్రవారం మండలంలోని రుక్మాపూర్ సైనిక్ స్కూల్‌లో సీఎం కప్ నియోజకవర్గ స్థాయి క్రీడలు నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం పాల్గొని ప్రారంభించి మాట్లాడారు. గ్రామీణ ప్రాంతంలో క్రీడాకారులను వెలికి తీసి జాతీయ అంతర్జాతీయ స్థాయి క్రీడాకారులుగా తయారు చేసే ఉద్దేశంతో సీఎం కప్ క్రీడలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. నియోజకవర్గంలోని మల్యాల, కొడిమ్యాల, బోయినిపల్లి, గంగాధర, రామడుగు, చొప్పదండి మండలాలలో ఎంపికైన మండల జట్ల క్రీడాకారులు 350 మంది పాల్గొన్నారు. కబడ్డీ, ఖోఖో వాలీబాల్ తదితర క్రీడాంశాల్లో క్రీడలు నిర్వహించారు. నియోజకవర్గ స్థాయిలో ఎంపికైన క్రీడాకారులను జిల్లా స్థాయి క్రీడలకు పంపారు. కార్యక్రమంలో సర్పంచ్ కె.శ్రీనివాస్, తహసీల్దార్ నవీన్‌కుమార్, ఎంఈవో పి.మోహన్, సైనిక్ స్కూల్ ప్రిన్సిపల్ తిరుపత, చొప్పదండి స్కూల్ గేమ్ ఫెడరేషన్ సెక్రటరీ కె.కృష్ణ, పిఈటి అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు బాబు శ్రీనివాస్, ఎస్‌జిఎఫ్ సెక్రటరీలు రాజమల్లయ్య, దత్తాత్రేయ, విశ్వప్రసాద్, ప్రభాకర్, వ్యాయామ ఉపాధ్యాయులున్నారు.

**కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలి**

ముస్సిపల్ ఎన్నికల్లో భాగంగా ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం శుక్రవారం చొప్పదండి పట్టణంలోని 4వ వార్డులో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులు కనుమల రాజశేఖర్, 12 వార్డు ముద్దం రాజేశ్వరి తిరుపతి



గౌడ్‌లకు మద్దతుగా ఇంటింటా ప్రచారం నిర్వహించారు. మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను ఆదరించాలని ప్రజలను కోరారు. తెలంగాణలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలో అభివృద్ధి, సంక్షేమం రెండూ జోడు గుర్రాళ్ల పరుగులు పెడుతున్నాయని, కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థులకు ఓటేసి చొప్పదండి పట్టణాన్ని అభివృద్ధి చేసే అవకాశం కల్పించాలని కోరారు. కార్యక్రమంలో డిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్‌రెడ్డి, మండల అధ్యక్షుడు ఇప్ప శ్రీనివాస్‌రెడ్డి, పట్టణ అధ్యక్షుడు నిజానపురం చందు, మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు కర్ర సత్యప్రసన్న రెడ్డి తదితరులున్నారు.

# అభివృద్ధిలో అందరు భాగస్వాములు కావాలి

**ప్రజాపక్షం/తరిగొప్పుల:** అభివృద్ధిలో గ్రామ ప్రజలందరు భాగస్వాములు కావాలని గ్రామ సర్పంచ్ అర్జుల జ్యోతి మధుసూధన్ రె డ్డి న్నారు. మండల కేంద్రంలో గ్రామ పంచాయితి ఆవరణలో గ్రా మ సభ నిర్వహించారు. పలు అభివృద్ధి పనులపై చర్చలు జరిపారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామాభివృద్ధిలో ప్రతి ఒక్క రు భాగస్వాములు కావాలని గ్రామం అభివృద్ధి చెందాలంటే ప్రతి ఒక్కరు గ్రామాభివృద్ధికి సహకరించాలన్నారు. గ్రామంలో ఉన్న సమస్యలను ప్రతి ఒక్కటి నెరవేరుస్తానని, ఏ సమస్య ఉన్నా నేరుగా తమ దృష్టికి తీసుకురావాలని తెలియపరిచారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి భాగ్యలక్ష్మి, వార్డు మెంబర్లు వేణుగోపాల్‌రెడ్డి, టోని, అజయ్, రాజేష్, జంపుల్, సృజన్, తదితరులు పాల్గొన్నారు.

# అమ్మవారి నామస్మరణతో మార్మోగిన శివ్వంపేట

**ప్రజాపక్షం/శివ్వంపేట:** గురుమండలమంతా శివ్వంపేటలోనే ప్రతిష్టించబడిందని పుష్పగిరి మహాసంస్థానం పీఠాధీశ్వరులు శ్రీశ్రీ విద్యాశంకర భారతి మహాస్వామి అన్నారు. అత్యంత శక్తిపీఠాలలో ఒకటైన మెదక్ జిల్లా శివ్వంపేట శ్రీబగలాముఖి శక్తిపీఠంలో బగలాముఖి అమ్మవారి జన్మోత్సవ వేడుకలు, శక్తిపీఠం తృతీయ వార్షికోత్సవ వేడుకలు బగలాముఖి ట్రస్టు ఆధ్వర్యంలో అమ్మవారి ఉపాసకులు, బ్రహ్మశ్రీ శాస్త్రుల లక్ష్మి వెంకటేశ్వరశర్మ ఆధ్వర్యంలో శుక్రవారం గలాముఖి నామస్మరణతో మార్మోగిపోయింది.

**సువాసినులతో అమ్మవారికి మహాహరిద్రార్చన..**

గణపతిపూజ, పుణ్యాహావచనము, ప్రధాన దేవతా మండప స్థాపన, అగ్నిప్రతిష్ఠ అనంతరం భక్తుల జయజయ ధ్వనుల మధ్య అమ్మవారికి అత్యంత ప్రీతిపాత్రమైన పసుపుతో వెయ్యిమంది సువాసినులతో బగలాముఖి అమ్మవారికి మహాహరిద్రార్చన వెయ్యి నామార్చనలతో కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. మహామంత్ర హావనము, మంగళహారతి, మహామంగళనీరాజనం, భక్తులకు అమ్మవారి ప్రసాదాలను అందజేశారు.

**ముఖ్య అతిథులుగా పుష్పగిరి విద్యాశంకర్‌భారతిస్వామి..**

బగలాముఖి అమ్మవారి జన్మోత్సవ బ్రహ్మోత్సవ వేడుకలకు పుష్పగిరి జగద్గురువు మహా సంస్థానం పీఠాదీశులు శ్రీశ్రీశ్రీ విద్యాశంకర భారతిమహాస్వామి ముఖ్య అతిథులుగా హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్థలదాతలు పబ్బ రమేష్‌గుప్త, స్వరూప, పబ్బ మహేశ్‌గుప్త, స్వాతి, విగ్రహదాతలు రమతిరుపతిరెడ్డి దంపతులు, అమ్మవారికి విశేష పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. భక్తులకు అన్నదానం చేశారు.

# బ్యాంక్ లావాదేవులపై అవగాహన సదస్సు

**ప్రజాపక్షం/వాజేడు:** వాజేడు మండల పరిధిలోని వాజేడు, పుసూరు, గుమ్మడి దొడ్డి గ్రామాలలో తెలంగాణ గ్రామీణ బ్యాంకు ఆధ్వర్యంలో కళా జాతి కళాకారుల చేత బ్యాంకు లావాదేవులు, పొదుపు, ఇన్సూరెన్స్ లోన్ తీసుకొనుట, సైబర్ నేరాలు, పిల్లల భవిష్యత్, సేవింగ్ ఖాతాల గురించి శుక్రవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఫీల్డ్ ఆఫీసర్ ధీరజ్ మాట్లాడుతూ, గ్రామం లో ఏర్పాటు చేసిన బ్యాంక్ మిత్ర కేంద్రాలలో బ్యాంక్ లో జరిగే అన్ని లావాదేవీలు అందుబాటులో ఉంటాయని ప్రజలందరూ ఇన్సూరెన్స్, పొదుపు, సేవింగ్ అకౌంట్ అన్ని సదుపాయాలు వినియోగించుకోగలరని తెలిజేశారు. ఈ కార్యక్రమంలో సి.ఎస్.పి నాగ బాబు, సర్పంచ్ భారత్ కుమార్ తదితరులు పాల్గొన్నా

# వార్డు అభివృద్ధి సంక్షేమం లక్ష్యంగా పనిచేస్తా

**ప్రజాపక్షం/మెదక్:** వార్డు అభివృద్ధి సంక్షేమమే లక్ష్యంగా నిరంతరం పనిచేస్తానని 28 వ వార్డు బీజేపీ అభ్యర్థి అఖిల భరత్ తెలిపారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం పట్టణంలోని 28 వ వార్డులో బీజేపీ అభ్యర్థి అఖిల భరత్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వార్డు ప్రజల సమస్యల పరిష్కారం కోసం ముందుంటానని పేర్కొన్నారు. డ్రైనేజీ, రోడ్ల మరమ్మతులు చేపట్టి వార్డు అభివృద్ధికి శాయశక్తులా కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

# లయన్స్‌క్లబ్ సేవలు మరువలేనివి-సర్పంచ్

**ప్రజాపక్షం/జఫర్‌గడ్:** పేద ప్రజలకు గ్రామ పంచాయితి కార్మికులకు లయన్స్‌క్లబ్ సేవలు మరువలేనివని ఓబులాపూర్ గ్రామ సర్పంచ్ దొంతమల్ల సంతోష్‌కుమార్ అన్నారు. శుక్రవారం మండలంలోని ఓబులాపూర్ గ్రామంలో వృద్ధులకు, గ్రామ పంచాయితి కార్మికులకు అదే విధంగా తమ్మడపల్లి జి గ్రామంలో పదో తరగతి విద్యార్థులకు బుక్స్‌ను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సంకల్పమే సాక్షిగా మానవత్వంతో సేవ చేయడం అభినందనీయమన్నారు.

# చొప్పదండిలో ముఖ్యమంత్రి సభ అట్టర్‌ఫ్లాప్

## బండి సంజయ్‌కు భయపడే చొప్పదండిలో సీఎం సభ : మాజీ ఎమ్మెల్యే రవిశంకర్

**ప్రజాపక్షం/చొప్పదండి :** అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవం పేరిట చొప్పదండి మండలం గుమ్లాపూర్‌లో గురువారం నిర్వహించిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సభ అట్టర్‌ప్లాప్ అయ్యిందని మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ పేర్కొన్నారు. చొప్పదండిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కరీంనగర్‌లో ఎంపి బండి సంజయ్‌కు భయపడే ముఖ్యమంత్రి కరీంనగర్‌లో సభ నిర్వహించకుండా చొప్పదండిలో నిర్వహించాడని ఆయన ఆరోపించారు. గుమ్లాపూర్‌లో నిర్వహించిన సమావేశంలో తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కెసిఆర్, కెటిఆర్, హరీష్‌రావుల పేర్లు లేకుండా ఏనాడూ ఏ మాట మాట్లాడనని మరోసారి నిరూపించుకున్నాడని పేర్కొన్నారు. సాక్షాత్తు ముఖ్యమంత్రి మాట్లాడుతుండగానే ఆయన ప్రసంగంలో ఎలాంటి పసలేదని ప్రజలు వెళ్లిపోవడం సిగ్గుచేటన్నారు. గత రెండేళ్లలో చొప్పదండి నియోజకవర్గంలో



తెచ్చిన నిధులు గుండు సున్నా అని అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్, బిజెపిలు అన్నదమ్ముల వలె కలిసి బిఆర్‌ఎస్ పార్టీపై ఆరోపణలు చేస్తూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని బిఆర్‌ఎస్ విద్యార్థి విభాగం అధ్యక్షుడు గెల్లు శ్రీనివాస్ యాదవ్ ఆరోపించారు. సమావేశంలో జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ ఏనుగు రవీందర్‌రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్లు ఆరెళ్ల చంద్రశేఖర్ గౌడ్, గడ్డం చుక్కారెడ్డి, మాజీ జడ్పిటిసి మాచర్ల సౌజన్య వినయ్ కుమార్, బిఆర్ ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు బత్తిని సంపత్, నాయకులు నలుమాచు రామకృష్ణ, గొల్లపల్లి శ్రావణ్ కుమార్ తదితరులున్నారు.

# అభివృద్ధి సంక్షేమానికి పట్టం కట్టండి




13వ వార్డు అభ్యర్థి యువ నాయకుడు సిద్ధ తిరుపతి

**ప్రజాపక్షం/సుల్తానాబాద్ :** నాయకుడిలా కాదు సేవకుడిలా వస్తున్న ఆశీర్వదించండి అని 13వ వార్డు అభ్యర్థి యువ నాయకుడు సిద్ధ తిరుపతి ప్రజలను కోరారు. పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు ఆశీస్సులతో 13వ వార్డు మరింత అభివృద్ధి చేస్తానని, శుక్రవారం 13వ వార్డులో గడపగడప తిరుగుతూ విస్తృత ప్రచారాన్ని నిర్వహించారు. అనంతరం సిద్ధ తిరుపతి మాట్లాడుతూ తన తండ్రి ఆశయ సాధన నెరవేర్చేందుకే తాను ప్రత్యక్ష రాజకీయాల్లోకి వచ్చానని 13వ వార్డు పై అవగాహన కలిగి ఉన్నానని, ప్రజా సమస్యలు ఎప్పటికప్పుడు గుర్తించి, వాటిని ఎమ్మెల్యే దృష్టి తీసుకెళ్లి వెనువెంటనే పరిష్కరిస్తానని అన్నారు. కౌన్సిలర్ గా తనను గెలిపిస్తే అభివృద్ధి అంటే ఏంటో చూపిస్తాను అని, సేవకుడిగా పనిచే స్తానని ప్రజలను కోరారు. మీ ప్రాంత బిడ్డగా, అందరికీ సుపరిచితుడు అయినా తనను ఆదరించి మీ అమూల్యమైన ఓటుతో గెలిపిస్తే 24 గంటలు అందుబాటులో ఉండి సమస్యలు పరిష్కరిస్తానని అన్నారు.ప్రజలకు సేవ చేయాలనే సంకల్పంతో ప్రజల ముందుకు వస్తున్నానని,సేవ చేయడానికి మాత్రమే రాజకీయాల్లోకి వస్తున్నాను అని,ప్రజలు గమనించి ఆశీర్వదించాలని ఓటర్లను కోరారు.

# సుల్తానాబాద్ మున్సిపాలిటీపై బిజెపి జెండా ఎగరాలి

**ప్రజాపక్షం/సుల్తానాబాద్ :** సుల్తానాబాద్ మున్సిపాలిటీపై బిజెపి జెండా ఎగరాలని ఎమ్మెల్సీ మల్క కొమురయ్య, బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి రాణి రుద్రమాదేవి పిలుపునిచ్చారు. శుక్రవారం మున్సిపల్ ఎలక్షన్స్‌లో భాగంగా సుల్తానాబాద్ మున్సిపాలిటీ 15, 4వ వార్డులలో అభ్యర్థులు గుడ్ల బిందు వెంకటేష్,మిట్టపల్లి ప్రవీణ్ కుమార్‌ను గెలిపించాలని బిజెపి సుల్తానాబాద్ మున్సిపాలిటీ ఇంచార్జి రాణి రుద్రమదేవి, ఎమ్మెల్సీ మల్కా కొమురయ్య బిజెపి శ్రేణులతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. అనంతరం కార్నర్ మీటింగ్‌లో ఎమ్మెల్సీ మల్కా కొమురయ్య ,రాష్ట్ర అధికార ప్రతినిధి సుల్తానాబాద్ మున్సిపల్ ఇంచార్జి రాణి రుద్రమదేవి మాట్లాడుతూ దేశం మొత్తం కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధికి ఆకర్షితులై దాదాపు అన్ని రాష్ట్రల్లో బిజెపి అధికారం లోకి వచ్చింది అని సుల్తానాబాద్ అభివృద్ధి చెందాలి అంటే బిజెపి అభ్యర్థుల అంద



ర్నీ ప్రజలు ఆదరించాలని, 15, 4 వార్డు అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించి, మున్సిపల్ పీఠం కైవసం చేసుకోవాలని తెలియజేసారు. గొట్టిముక్కుల సురేష్ రెడ్డి,మీస అర్జున్ రావు, కడారి అశోక్ రావు, సొదరి మహేందర్ యాదవ్, కాసెగోని నిర్మల, కామని రాజేంద్ర ప్రసాద్, కందుల శ్రీనివాస్, ఇగోలాపు శ్రీనివాస్, కొమ్ము తిరుపతి, ఇగోలాపు సదయ్య గౌడ్, చాతరాజు రమేష్, కోట నాగేశ్వర్,కొల్లూరి సంతోష్,కొమ్మిడి రాజేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

# దద్దరిల్లిన ఉస్తేం రవి ప్రచారం

**ప్రజాపక్షం/సుల్తానాబాద్ :** 13వ వార్డు బిఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి ఉస్థేం రవి ఆరేపల్లిలో ఇంటింటికి తిరిగి ప్రచారం భారీగా నిర్వహించారు. ఆరేపల్లి గ్రామం జనసంద్రంగా మారింది.అడుగున రవన్నకు ఆరేపల్లి గ్రామ ప్రజలు నీరాజనాలు పలికారు. దీంతో రవన్న విజయం ఖాయమైపోయినట్లేనని ప్రజలు తమ ఆశాభావాన్ని వ్యక్తం చేస్తున్నారు. ఆరెపల్లి గ్రామాన్ని సుందరంగా తీర్చిదిద్దుతానని సిసి రోడ్లు డ్రైనేజీలు త్రాగునీరు వీధి దీపాలు పారిశుధ్యం కాకుండా విద్య వైద్యం ప్రజల కనీస సౌకర్యాలపై ప్రత్యేక ప్రణాళికతో ముందుకెళ్తానని ప్రత్యేక దృష్టి సారిస్తానని రవన్న పిలుపునిచ్చారు. తనకు ఒక్క అవకాశం ఇస్తే కౌన్సిలర్ పదవికి వన్నెతెస్తానని ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవ చేస్తానని స్పష్టం చేశారు. ప్రజాసేవ కోసమే ఉన్నానని గత పది సంవత్సరాలు ప్రజాసేవలో పనిచేశానని ఈ ఎన్నికల్లో 13వ వార్డు కౌన్సిలర్ గా భారీ మెజార్టీతో గెలిపిస్తే 13వ వార్డు ప్రజలకు రుణ పడి ఉంటానని అన్నారు.

# ఆడబిడ్డగా వస్తున్న ఆశీర్వదించండి

**ప్రజాపక్షం/సుల్తానాబాద్ :** సుల్తానాబాద్ పట్టణంలోని 14 వ వార్డు ప్రజల సమస్యలు తెలిసిన ఒక ఆడబిడ్డల మీ ముందుకు వస్తున్న మీ అమూల్యమైన ఓటు వేసి ఆశీర్వదించగలరని 14 వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థిని వల్సా స్వరూప నీలయ్య ఓటర్లను కోరారు. శుక్రవారం 14వ వార్డులో గడపగడపని తిరుగుతూ ఓట్లు అభ్యర్థించారు.అనంతరం స్వరూప నిలయ మాట్లాడుతూ ఒక ఆడబిడ్డల వార్డు ప్రజల సమస్యలు అన్ని ముందుగానే తెలుసుకొని వాటిని పరిష్కరించే అందుకే మీ ముందుకు వస్తున్నానని అన్నారు. ప్రతి సమస్యను కచ్చితంగా పరిష్కరిస్తామని ఏలాంటి పదవి లేనప్పుడే ప్రజా సమస్యలను పరిష్కరించామని తెలిపారు. స్మశాన వాటిక అభివృద్ధి, లక్ష్మీ నారాయణ దేవాలయం పునర్నిర్మాణం, మంచినీటి సమస్యలు శాశ్వతంగా నిర్మూలించి నిరంతరం శుద్ధమైన మంచినీరు అందించేందుకు చర్యలు అంతేకాకుండా ప్రతి ఒక్కరికి నిత్య మందుబాటులో ఉంటూ వార్డు ప్రజలకు సేవ చేస్తామని ఓటర్లకు వివరించారు.సింహం గుర్తుపై ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను వేడుకున్నారు.

## నేటి నుండి ఇంటర్ ద్వితీయ సంవత్సరం ప్రాక్టికల్ పరీక్షలు

**ప్రజాపక్షం/అల్లాదుర్గం:**అల్లాదుర్గం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సర విద్యార్థులకు వార్షిక ప్రాక్టికల్ పరీక్షలు ఈనెల 7వ తేదీ నుండి 11వ తేదీ వరకు జరుగుతాయని విద్యార్థులు తప్పనిసరిగా హాజరుకావాలని ప్రిన్సిపల్ తుకారాం కోరారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బాటనీ ,ఫిజిక్స్, కెమిస్ట్రీ, జువాలజీ, ఒకేషనల్ విద్యార్థులకు ప్రతిరోజు రెండు బ్యాచుల వారీగా ప్రాక్టికల్ పరీక్షలు జరుగుతాయని తెలిపారు. ఉదయం 9 గంటల నుండి 12 గంటల వరకు మొదటి బ్యాచ్, మధ్యాహ్నం 2 నుండి సాయంత్రం 5 వరకు రెండో బ్యాచ్ వారికి పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని పరీక్షా సమయానికి ముందే విద్యార్థులు పరీక్ష కేంద్రానికి చేరుకోవాలని సూచించారు.

## యువకుడి బైండ్ ఓవర్

**ప్రజాపక్షం/కౌడిపల్లి:**సోషల్ మీడియా ఇంస్టాగ్రామ్‌లో అసభ్యకరమైన పోస్టులు పెడుతూ ఇబ్బంది కలిగించిన యువకుడిని అరెస్టు చేసి కేసు నమోదు చేసి కౌడిపల్లి ఎమ్మార్వో ముందు బైండోవర్ చేశారు. వివరాల్లోకి వెళితే ఒక మహిళ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కామారెడ్డి జిల్లా భూంపల్లి,సదాశివ నగర్ కు చెందిన సంగెం రాఘవ తండ్రి రాజిరెడ్డి(21) ఇంస్టాగ్రామ్ ఫేక్ అకౌంట్ క్రియేట్ చేసి మహిళపై అసభ్యకరమైన పోస్టులు పెట్టారని నిందితుడిని పట్టుకొని టెక్నికల్గా ఇన్వెస్టిగేషన్ చేసి కేసు నమోదు చేసి బైండవర్ చేసినట్లు కౌడిపల్లి ఎస్సై అమరేందర్ రెడ్డి తెలిపారు. అంతే కాకుండా ఇలాంటి అసభ్యకరమైన పోస్టు పెట్టి ఎవరినైనా ఇబ్బంది పెడితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## తాగిన మైకంలో తండ్రిని హత్య చేసిన కొడుకు

**ప్రజాపక్షం/రేగోడు:** బైక్ ఇపించాలని భూమి ఇవ్వాలని తండ్రిపై దాడి చేయడంతో మృతి చెందినసంఘటన గురువారం రాత్రి జరిగింది. రేగోడు గ్రామానికి చెందిన మహ్మద్ షాకీర్ (51), కొడుకు మహ్మద్ హుసేన్ లు రాత్రి ఇంటివద్ద బైక్, భూమి కోసం గొడవపడ్డయు. తండ్రిని ఇంటిముందు తోసివేయాడంతో మహ్మద్ షాకీర్ సిసి రోడ్డుపై పడిపోవడంతో తలకు తీవ్రగాయమై మృతి చేదాడు. మృతుడి భార్య రీజ్వనా బేగం ఇచ్చిన పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ రేణుక ఎస్సై పోచయ్య తెలిపారు.

## వెంకటాపూర్ కెలో ఎడ్లబండ్ల ఊరేగింపు

**ప్రజాపక్షం/నిజాంపేట్:**నిజాంపేట మండల పరిధిలోని వెంకటాపూర్ కె గ్రామంలో శుక్రవారం కొండాపూర్ లక్ష్మీనరసింహస్వామి జాతర బ్రహ్మోత్సవాల్లో భాగంగా బైండ్ల రాజుల నృత్యాల మధ్య ఎడ్లబండ్ల ఊరేగింపు కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ప్రతి సంవత్సరం గ్రామస్తుల సహకారంతో బోనాల కొండాపూర్ లక్ష్మీ నరసింహ స్వామి జాతర బ్రహ్మోత్సవాలను పురస్కరించుకొని ఎడ్లబండ్ల ఊరేగింపు కార్యక్రమం చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ముత్యాల సరిత మధుసూదన్ రెడ్డి, ఉపసర్పంచ్ ప్రవీణ్ కుమార్, గ్రామస్తులు సత్యనారాయణరెడ్డి, ముత్యాలప్రవీణ్ రెడ్డి, పెంటయ్య, సిద్ధ రాములు, సోమన్న మైపాల్, నందు, కైలాష్, దుబ్బరాజు, ఇంద్రసేన, సుధాకర్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## బిసి రిజర్వేషన్ అడ్డుకున్న మాధవరెడ్డికి బిఆర్ఎస్ కౌన్సిలర్ టికెట్

**ప్రజాపక్షం/గజ్వేల్:**రాష్ట్రంలో 42 శాతం రిజర్వేషన్ అడ్డుకున్న బుట్టెంగారి మాధవరెడ్డికి బిఆర్ఎస్ పార్టీ మేడ్చల్ నియోజకవర్గం మూడు చింతలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని కేశవాపూర్ (10 వార్డు) కౌన్సిలర్ టికెట్ ఇవ్వడం సిగ్గుచేటని జాగృతి రాష్ట్ర ఉపాధ్యక్షులు కొట్టాల యాదగిరి ముదిరాజ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం గజ్వేల్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. బలహీన వర్గాల అభివృద్ధికి బిఆర్ఎస్ వ్యతిరేకమని మొదటి నుండి జాగృతి అధ్యక్షురాలు కవిత చెప్తుండగా, మాధవ రెడ్డికి టికెట్ ఇవ్వడం ద్వారా ఇది నిజమైనట్లు స్పష్టం చేశారు. అభివృద్ధికి దూరంగా నిలిచిన బలహీనవర్గాల కడుపు కొట్టిన బుట్టెంగారి మాధవ రెడ్డికి బిఆర్ఎస్ నేతలు అండగా నిలవడం దురదృష్టకరం కాగా, వారి సహకారంతోనే కోర్టుల్లో కేసులు వేసినట్లు ఈ సంఘటనతో అర్థమవుతోందని అన్నారు. బిసి రిజర్వేషన్లకు మద్దతు పలుకుతున్నట్లు దొంగ మాటలు చెప్పిన బిఆర్ఎస్ అసలు నైజం దీంతో బయటపడిందని ఎద్దేవా చేశారు. 60 శాతం పైగా ఉన్న బిసిలకు అసలు ద్రోహి బిఆర్ఎస్ పార్టీయేనని, దీనిని దృష్టిలో పెట్టుకొని బలహీనవర్గాల ప్రజలు గమనించాలని కోరారు. బిఆర్ఎ స్ పార్టీనుండి వెంటనే బహిష్కరించని పక్షంలో జాగృతి ఆ ధ్వర్యంలో ధర్నాలు, ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. బిఆర్ఎస్ పార్టీ నమ్మించి గొంతు కోస్తుండగా, బలహీనవర్గాల నేతలు కళ్ళు తెరిచి కేటీఆర్, హరీష్‌రావులను నిలదీయాలని వివరిం చారు.

## కాంగ్రెస్ కమిషన్ల ప్రభుత్వంగా మారింది

**ప్రజాపక్షం/నర్సాపూర్:**కాంగ్రెస్ ప్రభుత్వం కమిషన్ల ప్రభుత్వంగా మారిందని బిజెపి రాష్ట్ర అధ్యక్షులు రామ్ చందర్ రావు అన్నారు. శుక్రవారం నర్సాపూర్ పట్టణంలో బిజెపి ఆధ్వర్యంలో నిర్వహించిన నర్సాపూర్ మున్సిపల్ విజయ సంకల్ప సభ కు ముఖ్య అతిథిగా బిజెపి హాజరైన రాష్ట్ర అధ్యక్షులు రామ్ చందర్ రావు మాట్లాడుతూ, బిఆర్ఎస్ ప్రభుత్వ హయంలో నిర్మించిన కాలేశ్వరం ప్రాజెక్టులో అవినీతి బయటపడిన అవినీతికి పాల్పడిన బిఆర్ఎస్ నాయకులపై కాంగ్రెస్ ప్రభుత్వం చర్యలు చేపట్టకపోవడం ఎంతవరకు సమంజసమని ఆయన ప్రశ్నించారు. కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలు చెరువు, కుంటలతోపాటు భూకబ్జాలకు పాల్పడ్డాయన్నారు. అభివృద్ధిపై దృష్టి పెట్టకుండా బిఆర్ఎస్ 10 సంవత్సరాల కాలంలో, కాంగ్రెస్ రెండున్నర సంవత్సరాల కాలంలో కమిషన్లకు భూ కబ్జాలకు పాల్పడ్డాయి అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేంద్రం నుంచి ఎటువంటి నిధులు రావడం లేదని అనడంలో ఎటువంటి అర్థం లేదన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రతి వ్యక్తికి ఐదు కిలోల చొప్పున సన్న బియ్యం పంపిణీ, కిసాన్ సమ్మాన్ యోజన కింద రైతులకు 2000 రూపాయలు అందజేయడంతో పాటు సడక్ యోజన పథకం కింద గ్రామీణ ప్రాంతాలకు రోడ్ల సౌకర్యాలు ,ప్రధాన రోడ్లకు నిధులు మంజూరు చేయడం జరుగుతుందన్నారు. ప్రజలకు ఏమి



చేయని బిఆర్ఎస్, కాంగ్రెస్ నాయకుల మాటలు నమ్మి మోసపోవద్దని అన్నారు. అనంతరం మెదక్ ఎంపీ రఘునందన్ రావు మాట్లాడుతూ రాబోయేది బిజెపి ప్రభుత్వమేనని అన్నారు. నర్సాపూర్ మున్సిపాలిటీ అభివృద్ధి చెందాలంటే మున్సిపాలిటీ పరిధిలోని 15 మంది అభ్యర్థులకుగాను 15 మందిని గెలిపించి మున్సిపాలిటీపై కాషాయం జెండా ఎగర వెయ్యాలన్నారు. ఈ కార్యక్రమంలో మెదక్ జిల్లా అధ్యక్షులు వాల్దాస్ మల్లేష్ గౌడ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మురళీధర్ యాదవ్, బిజెపి కౌన్సిలర్ అభ్యర్థులు రాజమణి మురళీధర్ యాదవ్ బుచ్చేష్ యాదవ్, పాపగారి రమేష్ గౌడ్, లతా రమేష్ యాదవ్, భాను శ్రీనివాస్, శ్రీకాంత్, ప్రేమ్ కుమార్, బాలరాజ్, హేమలతా దేవేందర్, యాదవ్ ఎరుకల యాదగిరి, నిరంజన్ దాస్, నాయకులు రాజేందర్, రాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నిర్లక్ష్య వైద్యులతో నిత్యం అవస్థలు పడకేసిన ప్రభుత్వ వైద్యం

**ప్రజాపక్షం/వాజేడు:** నిర్లక్ష్య వైద్యంతో నిత్యం అవస్థలు పడుతున్న అధికారులు మాత్రం పట్టించుకోవడం లేదు. మారుమూల ఏజెన్సీ ప్రాంతమైన ములుగు జిల్లా వాజేడు మండలంలోని ప్రభుత్వ వైద్యుల తీరు మారడం లేదు. వైద్య అధికారుల నిర్లక్ష్యంతో ప్రభుత్వ వైద్యం పడకేసింది. ప్రజలకు అనునిత్యం అందుబాటులో ఉండి వైద్యం అందించాల్సిన వైద్యాధికారులు అందుబాటులో లేకుండా నిర్లక్ష్యాన్ని అవలంబిస్తున్నారు. కేవలం స్టాఫ్ నర్స్ మాత్రమే ఆసుపత్రిలో అందుబాటులో ఉండి రోగులకు తమ స్థాయిలో వైద్యం అందిస్తున్నారు. ఎందుకు ఉదాహరణగా శుక్రవారం వాజేడు మండల పరిధిలోని కొప్పుసూరు గ్రామానికి చెందిన సోయం రాజ్యలక్ష్మి అనే మహిళ పురుగుమందు తాగింది అది గమనించిన కుటుంబ సభ్యులు వాజేడు ప్రభుత్వ వైద్యశాలకు హుటాగొట్టిన తరలించారు. అక్కడ వైద్యం అందించడానికి వైద్య అధికారులు ఒక్కరు కూడా అందుబాటులో లేరు దీనితో స్టాఫ్ నర్స్ అటెండర్ మాత్రమే ఆమెకు ప్రథమ చికిత్స నిర్వహించి ఏటూరునాగారం ప్రభుత్వ వైద్యశాలకు రిఫర్ చేశారు. అత్యవసర పరిస్థితిలో కూడా వైద్య అధికారులు అందుబాటులో లేకపోవడం గమనార్హం వాజేడు వైద్యశాలకు ఇద్దరు డాక్టర్లు ఉన్నప్పటికీ రోగులకు మాత్రం వైద్యం అందించడంలో నిర్లక్ష్యం చేస్తున్నారని విధులకు దుమ్మాకొడుతూ సొంత పనులు చేసుకుంటూ ప్రభుత్వ ఖజానాను



జీతం రూపంలో కాజేస్తున్నారని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఇక్కడి వైద్యులు విధులు నిర్వహించకుండా కింది స్థాయి సిబ్బందితో రోగులకు మందులు అందజేస్తూ కాలం గడుపుతున్నారు. ఉన్నతాధికారుల అలసత్వాన్ని ఆసరాగా చేసుకుని ఇక్కడి వైద్యాధికారులు నిర్లక్ష్యం చేస్తున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. మారుమూల ఏజెన్సీ ప్రాంతం కావడం ఉన్నత స్థాయి అధికారులు పర్యవేక్షణ లేకపోవడం తో ఇక్కడి వైద్యాధికారుల నిర్లక్ష్యం రోజు రోజుకు మితిమీరుతోందని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఉన్నతాధికారుల పర్యవేక్షణ చేసి నిర్లక్ష్యపు వైద్యులపై చర్యలు తీసుకుంటే తప్ప ఈ ప్రాంత ప్రజలకు ప్రభుత్వ వైద్యం అందే పరిస్థితి లేదని పలువురు అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నారు. ఇకనైనా ఉన్నతాధికారులు దృష్టి పెట్టి నిర్లక్ష్యపు అధికారులపై చర్యలు తీసుకోవాలని ఈ ప్రాంత ప్రజలు కోరుతున్నారు.

## హెల్ప్ డెస్క్‌ను సద్వినియోగం చేసుకోవాలి

### జిల్లా ఎన్నికల అధికారి జిల్లా కలెక్టర్ ప్రావీణ్య

**ప్రజాపక్షం/సంగారెడ్డి:**జిల్లాలో నిర్వహించనున్న మున్సిఫల్ ఎన్నికలకు సంబందించి ప్రజల నుండి పిర్యాదులను స్వీకరించేందుకు ,సందేశాలను నివృత్తి చేయడానికి సంగారెడ్డి ప్రజాపరిషత్ కార్యాలయంలో హెల్ప్ డెస్క్ ను ఏర్పాటు చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి జిల్లా కలెక్టర్ ప్రావీణ్య తెలిపారు. మున్సిఫల్ ఎన్నికలకు సంబందించిన పిర్యాదులు, అభ్యంతరాలు ,సమాచారం కోసం ప్రజలు హెల్ప్ డెస్క్ పోన్ నెంబర్ 8125352721 కు కాల్ చేసి తమ సమస్యలను తెలియజేయవచ్చని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ హెల్ప్ డెస్క్ మున్సిపల్ ఎన్నికలు పూర్తయ్యేవరకు ప్రభుత్వ సెలవు రోజులు సహా 24 గంటలు మూడు షిఫ్టులలో సిబ్బంది విధులు నిర్వహిస్తూ నిరంతరంగా పనిచేస్తుందని తెలిపారు. ఈ హెల్ప్ కు అందే పిర్యాదును వెంటనే నమోదు చేసి పరిశీలన అనంతరం ఎన్నికల నిబంధనలు ,మార్గదర్శకాల మేరకు సంబందిత అధికారులతో సమన్వయం చేసి తక్షణ చర్యలు తీసుకునేలా ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. మున్సిపల్ ఎన్నికలకు సంబందించి ప్రజలు ఈ హెల్ప్ డెస్క్‌ను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ సూచించారు.

## సిఎంఆర్ఎఫ్ చెక్కులతో బాసట

**ప్రజాపక్షం/శివ్వంపేట :** ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న బాధిత కుటుంబాలకు ప్రభుత్వం నుంచి అందిస్తున్న సిఎంఆర్ఎఫ్ చెక్కులు కొంత బాసటగా నిలుస్తాయని నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతాలక్ష్మా రెడ్డి అన్నారు. మండలంలోని పాంబండ గ్రామానికి చెందిన తలారి దయానంద్‌కు ఎమ్మెల్యే సహకారంతో ప్రభుత్వం నుంచి మంజూరు అయిన సిఎంఆర్ఎఫ్ చెక్కులను శుక్రవారం మాజీ సర్పంచ్ నాయిని స్వాతివిష్ణువర్దన్‌రెడ్డి, అనిత రాజశేఖర్‌గౌడ్, ఉపసర్పంచ్ నాగనొళ్ల ఆంజనేయులు చేతులమీదుగా బాధిత కుటుంబసభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా నాగనోళ్ల ఆంజనేయులు మాట్లాడుతూ అనారోగ్యంతో బాధపడుతూ ప్రయివేట్ ఆసుపత్రిలో చికిత్స చేసుకొని ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న బాధిత కుటుంబాలకు సిఎంఆర్ఎఫ్ చెక్కులిచ్చి ప్రభుత్వం కొంత ఆర్థిక సహకారం అందించడంతో ఎంతో మేలు కలుగుతుందని ఆయన అన్నారు. సిఎంఆర్ఎఫ్ చెక్కుల మంజూరుకు సహకరించిన ఎమ్మెల్యేకు, మాజీ జడ్పీటీసి మహేశ్‌గుప్తా, మాజీ ఎంపీపీ కల్లూరి హరికృష్ణ, గ్రంధాలయ మాజీ ఛైర్మన్ చంద్రాగౌడ్, జడ్పీ కోఆప్షన్ మాజీ సభ్యులు మన్సూర్, బిఆర్ఎస్ మండలాధ్యక్షులు రమణాగౌడ్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ కమ్మరి వెంకటేశ్, గొల్ల భూమయ్య, అక్కమొల్ల మైసయ్యయాదవ్, డీలర్ శేఖర్, కుమ్మరి యాదమ్మగౌరయ్య, దుబ్బ బాలమణిసత్యనారాయణ, నీరుడి శ్రీకాంత్, ఎర్ర శ్రీనివాస్, గండయ్యోల్ల శేఖర్, తలారి యాదగిరి, వడ్ల భాస్కర్, పెద్దగొల్ల శివులు తదితరులు పాల్గొన్నారు.

## మీ బిడ్డగా ఆశీర్వదించండి అండగా ఉంటా

**ప్రజాపక్షం మెదక్:** మీ వార్డు బిడ్డగా అందరూ ఆశీర్వదించండి. వార్డులో ఉన్న సమస్యలు పరిష్కరించి అభివృద్ధి చేస్తానని, ప్రతి ఒక్కరికి అండగా ఉంటానని 15వ వార్డు అభ్యర్థి ఆరేళ్ల గాయత్రి మల్లికార్జున్ గౌడ్ తెలిపారు. మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా శుక్రవారం మెదక్ జిల్లా కేంద్రంలోని 15వ వార్డు లో బిఆర్ఎస్ అభ్యర్థి ఆరేళ్ల డాయత్రి మల్లికార్జున్ గౌడ్ పార్టీ శ్రేణులతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను అమలు చేయలేక ప్రజలను మోసం చేసిందన్నారు. ప్రజా సంక్షేమం, అభివృద్ధి కేవలం కేసిఆర్ నాయకత్వంలో జరిగిందన్నారు. ప్రజా సంక్షేమం లక్ష్యంగా పని చేస్తానని, వార్డు ప్రజలందరూ ఆశీర్వదించి భారి మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఆమె వెంట సినియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సురభి ఆసుపత్రిలో అరుదైన శస్త్ర చికిత్స...

**ప్రజాపక్షం/సిద్దిపేటఅర్బన్:** సిద్దిపేట అర్బన్ మండలం మిట్టపల్లి గ్రామ పరిధిలోని సురభి సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్‌లో శుక్రవారం ఆరోగ్యశ్రీలో అరుదైన శస్త్ర చికిత్సను విజయవంతంగా నిర్వహించారు. కరీంనగర్ జిల్లా మెట్‌పల్లి గ్రామానికి చెందిన నాగుల హారిక(37) గుండె దడతో ఆయాస పడుతూ చికిత్స నిమిత్తం సురభి హాస్పిటల్‌కు రాగా "ఎలక్రో ఫిజియాలజీ



స్టడీ&రెడియో ఫ్రీక్వెన్సీ అబ్లేషన్" అనే అత్యాధునిక చికిత్స సినియర్ కార్డియాలజిస్టు డాక్టర్ వంశీ బృంధం నేతృత్వంలో గుండె ఎడుమ వైపు సెప్టమ్ పంచర్ చేసి శస్త్ర చికిత్సను విజయవంతంగా పూర్తి చేశారు. ఈ సదర్భంగా ఆసుపత్రి చీఫ్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డాక్టర్ దీప్తిరావు మాట్లాడుతూ సురభి హాస్పిటల్ చైర్మన్ ఆశయానికి అనుగుణంగా పేదలకు ఉచితంగా అన్ని రకాల సేవలను అందిస్తున్నామని,పేషెంట్ హారికకు అత్యాధునిక చికిత్స ఆర్ఎఫ్ అబ్లిషన్ ద్వారా సర్జరీ చేశామని,పేషంట్ క్షేమంగా ఉన్నారన్నారు. సురభిలో అన్ని రకాల వైద్య సేవలు ఆరోగ్యశ్రీలో ఉచితంగా అందిస్తున్నామని ఆమె తెలిపారు. సిద్దిపేట పరిసర గ్రామీణ ప్రాంతాల పేద ప్రజలు వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## జోరుగా సిపిఐ శ్రేణుల ప్రచారం



**ప్రజాపక్షం/దుబ్బాక:** దుబ్బాక మున్సిపాలిటీలోని 13వ వార్డు సిపిఐ పార్టీ అభ్యర్థి వెన్నెల రమేష్ మద్దతుగా పార్టీ జిల్లా కార్యదర్శి మంద పవన్ శుక్రవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఎన్నికల్లో సీపిఐ అభ్యర్థిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ప్రచారంలో జిల్లా కార్యవర్గ సభ్యుడు కిష్టాపురం లచ్చన్న, జిల్లా కౌన్సిల్ సభ్యులు కర్ణాల చంద్రం, తవుసుపల్లి భిక్షపతి, బెలె రాజు, రమేశ్, శ్రీనివాస్, దుర్గయ్య, దొమ్మట నాగరాజు, కిషన్, తార, కవిత తదితరులు ఉన్నారు.

## మూల మలుపు వద్దే బావిసూచిక బోర్డు ఎక్కడ..?

**ప్రజాపక్షం/నిజాంపేట్:** ప్రమాదకరైన మలుపు మలుపు వద్దే ఓ బావి ఉంది. నిజాంపేట మండలం నస్కల్ గ్రామం నుండి రాంపూర్ వెళ్లే రోడ్డు మార్గంలో ఓ ప్రమాదకరమైన మలుపు ఉంది. ఆ మలుపుకు అనుకోని నీటితో కూడిన బావి ఉంది. అక్కడ ఎలాంటి సూచిక బోర్డు ను అధికారులు నియమించలేరు. అంతే కాకుండా ఈ రోడ్డు గుండా నిత్యం ప్రజలు భూంపల్లి, సిద్దిపేట ఇతర ప్రాంతాలకు వెళుతుంటారు. రాత్రి వెలలో ఈ రోడ్డు పై వెళ్ళే వాహనదారులు ఏదైనా ప్రమాదం జరగవచ్చని అభిప్రాయ పడుతున్నారు. వెంటనే సంబంధిత అధికారులు స్పందించి సూచిక బోర్డులు మార్చాలని వేడుకుంటున్నారు.

## పంట మార్పిడితోనే అధిక దిగుబడి.....

**ప్రజాపక్షం/సిద్ధిపేటఅర్బన్:** రైతులు అనేక సంవత్సరాల నుండి ఒకే రకమైన పంటలు వేయడం వలన భూసారం తగ్గిపోయి పంట దిగుబడులు తగ్గుతాయని,పంటల మార్పిడితో అధిక దిగుబడులు సాధించవచ్చని ఎఆర్ఎస్ తోర్నాల వ్యవసాయ శాస్త్రవేత్త పల్లవి,ఎంఎఒ శ్రీనాథ్‌లు అన్నారు. శుక్రవారం సిద్దిపేట అర్బన్ మండలంలోని రంగధాంపల్లి గ్రామంలోని వరి పైరులను వ్యవసాయ శాస్త్రవేత్త పల్లవి,ఎంఎఒ శ్రీనాథ్‌లు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అనేక సంవత్సరాల నుండి వరి పంటలను సాగు చేయడం,అధిక రసాయన ఎరువులను వాడడం వలన నేలలు చౌడుగా మారుతున్నాయని,అలాంటి నేలలు వరి పంటలకు అనుకూలంగా ఉండక ఆశించిన దిగుబడులు రాక పంట నష్టాలు వస్తాయన్నారు. అలాంటి నేలలలో పిల్లిపెసర,జీలుగ,పచ్చిరోట్ట వంటి పంటలను సాగుచేసి నేలలో గల అసేంద్రియ లవణాలను సేంద్రీయం చేయడం వలన కొంత మేర చౌడును తగ్గించ వచ్చిన్నారు. రైతులు ప్రతి సంవత్సరం పంటల మార్పిడిని పాటిస్తే నేలలు సారవంతంగా ఉండి పంట దిగుబడులను అధికంగా పోందవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎఇఒ పవన్,రైతుబంధు సమితి మాజీ జిల్లా అధ్యక్షుడు నాగిరెడ్డి తదితరులు పాల్గోన్నారు.

## సెల్‌ఫోన్ టవర్ ఎక్కి చనిపోతానంటూ యువకుడు హల్‌చల్

**ప్రజాపక్షం/రఘునాథపల్లి:** మండల కేంద్రంలోని సెల్‌ఫోన్ టవర్ ఎక్కి చనిపోతానంటూ ఓ యువకుడు హల్‌చల్ చేయగా పోలీసులు ఆ యువకునికి నచ్చజెప్పి కిందికి దించిన సంఘటన మండల కేంద్రంలో శుక్రవారం సాయంత్రం చోటు చేసుకుంది. దీనిపై పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం కరీంనగర్ జిల్లా కారఖాన గడ్డకు చెందిన సుల్తాన్ జుబేర్ తన కుటుంబ సభ్యులతో ఉండకుండా గత మూడు, నాలుగు సంవత్సరాలుగా వేరుగా ఉంటూ మానసికంగా బాధపడుతున్నట్లు పోలీసులు తెలిపారు. ఈ క్రమంలో అతను శుక్రవారం కరీంనగర్ నుండి వచ్చి రఘునాథపల్లి మండల కేంద్రంలోని సెల్‌ఫోన్ టవర్ ఎక్కి ఆత్మహత్య చేసుకునేందుకు ప్రయత్నం చేయడంతో స్థానికులు గుర్తించి పోలీసులకు సమాచారం అందించారు.



వెంటనే సీఐ శ్రీనివాస్‌రెడ్డి, ఎస్ఐ నరేష్ యదవ్, పోలీస్ సిబ్బందితో కలిసి టవర్ వద్దకు చేరుకుని యువకునికి నచ్చజెప్పి సెల్‌ఫోన్ టవర్ మీద నుంచి సురక్షితంగా కిందకి దిగేలా చేయడం జరిగింది. అతని కుటుంబ సభ్యులతో పోలీసులు మాట్లాడి అండగా ఉన్నామని ధైర్యం చెప్పి కరీంనగర్‌లోని వారి నివాసానికి పంపించడం జరిగింది.

## ఇందిరా నగర్‌లో హెపటైటీస్ బి.వ్యాక్సిన్

**ప్రజాపక్షం/సంగారెడ్డి :** యూపిఎస్సీ ఆద్వర్యంలో ఇందిరానగర్ సంగారెడ్డి లో శుక్రవారం హెపటైటీస్ బి.వ్యాక్సిన్ హెల్త్ స్టాప్ ,డెంటల్ అసోసియేషన్ మెంబర్స్‌కు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమానికి డాక్టర్ ఎం వసంతరావు, డిఎంహెచ్ఓ పర్యటించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ మనోహర్ రెడ్డి ,డిఎస్ఓడాక్టర్ శశికర్, యూపిఎస్సీ మెడికల్ ఆఫీసర్ ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు. సంగారెడ్డి పరిసర ప్రాంతాల విద్యార్థిని .**సంగారెడ్డి :** సంగారెడ్డి ప్రభుత్వ ఐ.టి.ఐ నందు ఈ నెల రెండవ సోమవారం తేది 09.02 2026 నాడు అప్రెంటీషిఫ్ మేళా నిర్వహించబడునని తెలిపారు. ఐ.టి.ఐ ఉత్తీర్ణులైన విద్యార్థిని విద్యార్థులు రెండు సెట్లు (ఎస్.ఎస్.సి ,ఐటిఐ స్టడీ సర్టిపికెట్స్ )జిరాక్స్‌లతో ఉదయం 10 గంటలలోపు హాజరు కావలెనని ఐ.టి.ఐ ఉత్తీర్ణతగల విద్యార్తిని విద్యార్థులు ఆన్‌లైన్‌లో ప్రభుత్వ వెబ్ సైట్ నందు రిజిస్ట్రేషన్ తప్పని సరి చేసుకోవాలని తెలిపారు.




ఈ అప్రెంటిషిఫ్ మేళాలో దాదాపు 10 ప్రముఖ కంపెనీలు పాల్గొనున్నాయని పేర్కొన్నారు. ఈ ప్రెంటీషిఫ్ మేళా ను విద్యార్థిని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని డి.తిరుపతి రెడ్డి ప్రిన్సిపల్ ప్రభుత్వ ఐ.టి.ఐ సంగారెడ్డి తెలిపారు. ఏదైన సమాచారం కోపం అప్రెంటిషిఫ్ అడ్వయజర్ ఆర్ మహేష్ సెల్ నం. 9493014844 ను సంప్రదిచాలని పేర్కోన్నారు.

## ఎంజి నరేగాను పునరుద్ధరించాలని కేరళ అసెంబ్లీ తీర్మానించడం హర్షనీయం

**ప్రజాపక్షం/ వరంగల్ :** కేంద్రం ప్రభుత్వం కొత్తగా తెచ్చిన విబిజిరామ్‌జి (వికసిత్ భారత్ గ్యారంటీ ఫర్ రోజ్గార్ అండ్ అజీవిక మిషన్ (గ్రామీణ )చట్టాన్ని రద్దుచేసి మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని(యంజి నరేగా) పునరుద్ధరించి అమలు జరపాలని కేరళ రాష్ట్ర శాసనసభ గురువారం తీర్మానం చేసి కేంద్ర ప్రభుత్వానికి పంపడం పట్ల భారతీయ ఖేత్ మజ్దూర్ యూనియన్ జాతీయ కార్యవర్గసభ్యుడు తాటిపాముల వెంకట్రాములుహర్షం వ్యక్తంచేశారు. ఇంతకుముందే తెలంగాణ, తమిళనాడు ,కర్ణాటక రాష్ట్ర అసెంబ్లీలలో కూడా ఇలాంటి తీర్మానాలను ఆమోదించి కేంద్రానికి పంపించడం జరిగిందన్నారు. కొత్తగా కేంద్ర ప్రభుత్వం చేసిన చట్టం వలన కేంద్ర ప్రభుత్వం 90 శాతం భరించాల్సిన నిధులను 60 శాతానికి తగ్గించి, 10శాతం నిధులు భరించాల్సిన రాష్ట్ర ప్రభుత్వాలు 40శాతం నిధులు భరించేలా పెంచి నందున రాష్ట్రాలపై అంతులేని భారం పడి ఈ ఉపాధి పనుల కల్పన తీవ్ర ఇబ్బందులలో పడి చివరకు రద్దయ్యే ప్రమాదం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామీణ ప్రాంతాల్లో పేద రైతులు, వ్యవసాయ కూలీలు ఒకవైపు ప్రకృతి వైపరీత్యాలతో, మరోవైపు వ్యవసాయ రంగంలో మిషనరీల పనులతో పనులు కోల్పోయినందున ఉపాధి హామీ పనుల వలన తమ గ్రామాలలో పనులు లభించి వలసలకు వెళ్లే పరిస్థితి తప్పిందని, ఆర్థికంగా కొంత వెసులు బాటు కలిగి ఆత్మగౌరవంతో జీవించే పరిస్థితులు నెలకొన్నాయన్నారు. ఈ పరిస్థితుల్లో కేంద్రం కార్పొరేట్ శక్తులకు, గ్రామీణ ధనిక వర్గాలకు మేలు చేసేందుకు నరేగాను రద్దుచేసి నూతన చట్టాన్ని తేవడం వలన పనిహక్కు గ్యారంటీ పోతుందని, గ్రామాలలో క్షేత్రస్థాయిలో నిర్ణయించాల్సిన పనులను కేంద్రమే నిర్ణయించాల్సి వస్తుందన్నారు. నూతన చట్టం అమలు అయితే కూలీలను పొమ్మనలేక పొగ పెట్టినట్టు అవుతుందన్నారు. దేశవ్యాప్తంగా వ్యవసాయ కార్మిక సంఘాల పోరాటాలు ఉధృతం కాకముందే కేంద్ర ప్రభుత్వం నూతన చట్టాన్ని రద్దు చేసి ఎంజి నరేగాను పునరుద్ధరించి అమలు జరపాలని,నిధులు పెద్ద మొత్తంలో కేటాయించి సంవత్సరంలో 200 రోజులు పనులు కలిగించి రోజు ఏడు వందల రూపాయల కూలీ ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## రైతుల నడ్డి విరుస్తున్న ఫర్టిలైజర్ వ్యాపారస్తులు

**ప్రజాపక్షం/వాజేడు:** ఏజెన్సీ ప్రాంతంలో రైతులను మోసం చేస్తూ అధిక ధరలతో ఫర్టిలైజర్ షాప్ నిర్వాహకులు రైతుల నడ్డి విరుస్తున్నారని బిజెపి మండల అధ్యక్షుడు పెద్ది జగతి బాబు శుక్రవారం అన్నారు. ఆయన మాట్లాడుతూ ఏజెన్సీలో రైతులు పండించిన పంటకు తెగుళ్లతో దిగుబడి రాక రైతులు నాన్న ఇబ్బందులు పడుతున్న ఫర్టిలైజర్ షాపు నిర్వాహకులకు మాత్రం అధిక ధరలతో అక్రమ దందా చేస్తున్నారని అన్నారు. ఒక బస్తా యూరియా కొనాలి అంటే అదనంగా 600 రూపాయలు నానో యూరియా ద్రావం కొనాలని డిమాండ్ చేశారని, లేదంటే యూరియా బస్తా అమ్మడం లేదు అని తెగేసి చెప్తున్నారని అన్నారు. ఒక యూరియా బస్తా కొనాలి అంటే 750 రూపాయలు వేచించాల్సి వస్తుందని, ఈ విధంగా రైతులను మోసం చేస్తూ అవసరం లేకున్నా నానో యూరియా ను అంటగడుతున్నా



రని, దీనివల్ల రైతులు ఎంతగానో నష్టపోతున్నారని అన్నారు. ఇది ఇలాగే జరిగితే రైతులు పీకల లోతుల్లో అప్పుల్లోకి కూరకపోవడం ఖాయమని, రైతులను అప్పుల ఊబిలోకి దించి వారి కష్టాన్ని అప్పనంగా అధిక ధరల పేరుతో దోచుకుంటున్నారని అన్నారు. ఈ విషయంపై ఉన్నతాధికారులు స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. లేనియెడల బిజెపి పార్టీ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ముట్టడి జరుగుతుందని అన్నారు.

## బిజెపి ఇంటింటి ప్రచారం

**ప్రజాపక్షం/జఫర్‌గడ్:** స్టేషన్‌ఘనపూర్ మున్సిపాలిటీలో మూడో వార్డు అభ్యర్థిని గెలిపించాలని బిజెపి నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. శుక్రవారం బిజెపి అభ్యర్థి రాజారపు రజనీ మండల బిజెపి మన్‌కీ బాత్ కో కన్వీనర్ ఎడవెల్లి కార్తీక్‌తోపాటు మండల బిజెపి నాయకులు ఇంటింటా ప్రచారాన్ని నిర్వహించడం జరిగింది.

## కాంగ్రెస్ నాయకులు ప్రజలను మభ్య పెట్టే వాగ్దానాలు చేస్తున్నారు

**ప్రజాపక్షం/నర్సాపూర్:** 11, 12వ వార్డులు లో ఎమ్మెల్యే సునీత రెడ్డి ఇంటింటా ప్రచారం నిర్వహిస్తూ నర్సాపూర్ లో బిఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో అభివృద్ధి చెందిందని అన్నారు. ప్రతి ఇంటికి కేసిఆర్ పథకాలు ప్రజలకు కనపడుతున్నాయి. అభివృద్ధి పనులు ప్రజలు.జ్ఞాపకం చేస్తున్నారని కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన వాగ్దానాలు చెల్లించలేదని ప్రజలు టిఆర్ఎస్ పార్టీకి బ్రహ్మరథం పడుతున్నారని అన్నారు. కేసీఆర్ ఇచ్చిన పథకాలు మాత్రమే ప్రజలు గుర్తు చేసుకుంటున్నారని అన్నారు. 2 సంవత్సరాల నుండి కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు మాత్రం జరగలేదని వారు అన్నారు. ఏ ఒక్క లబ్ధిదారునికి పథకాలు ఇవ్వడం జరిగిందన్నారు. బిఆర్ఎస్ పార్టీ.వస్తేనే మా వార్డులు అభివృద్ధి చెందుతాయని అన్నారు. 11, 12వ వార్డులు ప్రజలు టిఆర్ఎస్ పార్టీని ఆశీర్వదించి గెలిపిస్తే అభివృద్ధి జరుగుతుందన్న ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు జ్ఞానేశ్వర్, రింగుల ప్రసాద్, చంద్రశేఖర్, సంజీవ్, ఆంజనేయులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## తిప్పనగుల్లలో ఉచిత పశు వైద్య శిబిరం

**ప్రజాపక్షం/నిజాంపేట్:** నిజాంపేట్ మండలం తిప్పన గుల్ల గ్రామంలో శుక్రవారం నాడు జిల్లా పశుగణాభివృద్ధి సంఘం ఆధ్వర్యంలో జిల్లా పశు వైద్య మరియు పశుసంవర్ధక శాఖ సహకారంతో ఉచితం పశువైద్య శిభిరం గ్రామ మంగల్ పల్లి మంజుల రమేష్ జిల్లా పశువైద్య అధికారి డాక్టర్ వెంకటయ్య ఉచిత గర్భకోశ నివారణ శిబిరం ప్రారంభించారు. , సకాలంలో చూడికట్టేలా చూసుకోవాలన్నారు. పాడి పశువు ఈనిన తర్వాత 90 రోజుల ఎద లక్షణాలను గుర్తించి గోపాలమిత్ర ద్వారా కృత్రిమ గర్భధారణ చేయించుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సెక్స్ సాటర్డే సెమెన్ ద్వారా కృత్రిమ గర్భధారణ చేయించుకోవడం 90 శాతం ఆడ దూడలు జన్మిస్తాయని మేలు జాతి లేగ దూడలు జన్మించడం వలన పాడి రైతులు లాభం పడతారని పుట్టిన లేగ దూడలకు 15 రోజుల తర్వాత నుండి ఆరు నెలల వరకు నట్టల నివారణ మందులు తాగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో నిజాంపేట్ పశువైద్య అధికారి డాక్టర్ మణి కుమార్, రామయం పేట్ పశు వైద్య అధికారి డాక్టర్ శ్రీనివాస్, ఎల్ఎస్ఏ స్వప్న, మెదక్ జిల్లా గోపాల మిత్ర సూపర్ వైజర్ యం.శ్రీనివాస్ రెడ్డి, గ్రామ ఉపసర్పంచ్ స్వర్ణలత వాడు మెంబర్లు నరేష్, గంగాధర్ జంగం మల్లమ్మ, గోపాల మిత్రులు స్వామి, బాబు, శ్రీకాంత్, ప్రసాద్ గ్రామ పాడి రైతులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ హయాంలో.... పక్కదారి పట్టిన కేంద్ర ప్రభుత్వ నిధులు

**ప్రజాపక్షం / గజ్వేల్:** గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కేంద్ర నిధులు పక్కదారి పట్టగా, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వంలో పట్టణాల అభివృద్ధికి కేంద్రం అడిగినన్ని నిధులు కేటాయిస్తున్నట్లు జిల్లా బిజెపి అధ్యక్షులు బైరి శంకర్ ముదిరాజ్ పేర్కొన్నారు. శుక్రవారం బిజెపి అభ్యర్థి పల్పనూరి కల్పన రవీందర్ రెడ్డికి మద్దతుగా ఆయన ఇంటింటి ప్రచారం చేశారు. నిస్వార్థంగా, నిజాయితీగా, సేవలందించే అభ్యర్థులను ప్రోత్సహించడం బాధ్యతగా గుర్తించాలని, అయితే ఇప్పటివరకు గజ్వేల్ పట్టణంలో చేపట్టిన డబల్ బెడ్ రూమ్ ఇండ్లు, సిసి రోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, రైల్వే లైన్ ఏర్పాటు, మొక్కల పెంపకం తదితర వాటికి కేంద్ర నిధులు మంజూరీ చేసినట్లు స్పష్టం చేశారు. బిజెపి అభ్యర్థులను ఆదరిస్తేనే గజ్వేల్ పట్టణ అభివృద్ధి సాధ్యపడుతుందని స్పష్టం చేస్తూండగా, ఖజానా ఖాళీ చేసిన ప్రస్తుత కాంగ్రెస్ గ్రామాల అభివృద్ధికి నిధులు మంజూరీ చేస్తున్నట్లు గొప్పలు చెప్పుకుంటుందని వివరించారు.

## విద్యార్థులకు టీ షర్టులు ట్రాక్ ప్యాంట్లు పంపిణీ

**ప్రజాపక్షం/మహాదేవపూర్:** మండలంలోని ఎల్కేశ్వరం గ్రామంలో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు దాత రాళ్లబండి రవిందర్ టీషర్టులు,ట్రాక్ ప్యాంట్‌లు అందించి ఉదారతను చాటుకున్నారు. శుక్రవారం డిటిఎఫ్ మండల శాఖ అధ్యక్షుడు మడక మధు కోరిక మేరకు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు స్పందన ఆధ్వర్యంలో 25 మంది విద్యార్థులకు గ్రామ సర్పంచ్ పల్లె రాజయ్య చేతుల మీదుగా టీషర్టులు,ట్రాక్ ప్యాంట్లు అందంచారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ స్వంత ఊరిపై ఉన్న మమకారంతో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు అండగా నిలిచిన రాళ్లబండి రవిందర్ అండగా నిలవడం అభినందనీయమని అన్నారు.

# దోచుకున్న డబ్బు కోసమే బిఆర్ఎస్ వీధిన పడుతోంది



**ప్రజాపక్షం/దుబ్బాక :** త్యాగాలతో ఏర్పడిన తెలంగాణకు బిఆర్ఎస్ సర్కార్ పదేళ్ల పాటు ఇష్టం వచ్చినట్లు దోచుకుందని, దోచుకున్న డబ్బుల కోసమే ఆపార్టీ నేతలు వీధిన పడుతున్నారని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి విమర్శించారు. గురువారం దుబ్బా కలో మెదక్ ఎంపి రఘునందన్‌రావు ఆధ్వ ర్యంలో నిర్వహించిన మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో కిషన్‌రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొ ని మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ, బిఆర్ఎస్ పార్టీలకు డిపాజిట్లు రాకుండా చేయాలని కోరారు. జాతీయ రహదారులు, గ్రామీణ రోడ్ల అభివృద్ధి కేవలం కేంద్రం నిధులతోనే సాధ్య మవుతోందని స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం పైసా కూడా ఖర్చు చేయడం లేదని, తనను కోసినా పైసా లేదని సిఎం రేవంత్‌రెడ్డి అంటు న్నారని గుర్తు చేశారు. ఎంపి రఘునందన్‌రావు మాట్లాడుతూ...దుబ్బాక అభివృద్ధికి కేంద్రం నిధులు తీసుకొచ్చే బాధ్యత తనదని దోపిడి పార్టీలను తరమికొట్టాలని ప్రజలను కోరారు.

# హనుమంతపూర్‌ను అభివృద్ధి చేస్తా

నియోజకవర్గ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి



**ప్రజాపక్షం/నర్సాపూర్ :** హనుమంతపూర్ గ్రామాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తానని నర్సాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి అన్నారు. శుక్రవారం నర్సాపూర్ మున్సిపాలిటీ పరి ధిలోని 1వ వార్డు హనుమంతపూర్ గ్రామంలో శుక్రవారం 1వ వార్డు కాంగ్రెస్ బలపరిచిన కౌన్సిలర్ అభ్యర్థి నరసమ్మ కు మద్దతుగా హనుమంతపూర్ గ్రామంలో ఆవుల రాజిరెడ్డి ఇంటింటికి తిరుగుతూ కాంగ్రెస్ అభ్యర్థి నరసమ్మ కేటాయించిన చేతి గుర్తుపై ఓటు వేసి ఒకటవ వార్డు కౌన్సిలర్‌గా గెలిపించాలని ఓటర్లను కోరారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ తూప్రాన్ నర్సాపూర్ ప్రధాన రహదారి నుంచి హనుమంతపూర్ వరకు బీటీ రోడ్డు వేయిస్తానని గ్రామంలో ప్రతి వాడలో సిసి రోడ్లు మురికి కాలువలు నిర్మించే విధంగా కృషి చేస్తా నన్నారు. ముఖ్యంగా హనుమంతపూర్ గ్రామంలో హనుమాన్ మందిరం నిర్మాణానికి తన వంతు కృషి చేస్తానని ప్రజలకు ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట కాంగ్రెస్ నాయకులు కొంగరి రమేష్, నర్సింలు, బాలకృష్ణ, మాణిక్య రెడ్డి, వినోద్ ఉన్నారు.

# బిజెపి ఇంటింటి ప్రచారం

**ప్రజాపక్షం/జఫర్‌గడ్ :** స్టేషన్‌ఘనపూర్ మున్సిపాలిటీలో మూడో వార్డు అభ్యర్థిని గెలిపించాలని బిజెపి నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. శుక్రవారం బిజెపి అభ్యర్థి రాజారపు రజనీ, మండల బిజెపి మన్‌కీ బాత్ కో కన్వీనర్ ఎడవెల్లి కార్తీక్‌తో పాటు మండల నాయకులు ఇంటింటా ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పిఎం మోదీతోనే గ్రామాలు అభివృద్ధి చెందుతున్నాయని బిజెపిని గెలిపించుకుంటేనే అభివృద్ధి జరుగుతుందన్నారు.

# స్కూలుకు సమీపంలో వైన్ షాపులు

ఇబ్బందులు పడుతున్న విద్యార్థినిలు

వైన్ షాపులను తొలగించాలని

విన్నవించుకున్నా పట్టించుకోని అధికారులు




**ప్రజాపక్షం/నిజాంపేట :** మండల కేంద్రంలోని శ్రీనివాస వైన్స్ నిర్వాహకులు ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా నడిపిస్తున్నారని మండల ప్రజలు ఆరోపిస్తున్నారు. జిల్లా పరిషత్ హై స్కూల్, ప్రాథమిక పాఠశాల, అంగన్వాడీ కేంద్రానికి అతి సమీపంలో ఉన్నందున చదువుకునే విద్యార్థులు రోడ్డుపై వెళ్లాలంటే తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. సాయంత్రం వేళ విద్యార్థులు రోడ్డుపై నడవాలంటే భయపడుతున్నారని మందుబాబులు మద్యాన్ని సేవించి విద్యార్థులపై పడుతున్నారని పలువురు పేర్కొన్నారు. సమయపాలన పాటించకుండా వైన్ షాపును ఉదయం ముందుగానే ఓపెన్ చేస్తున్నారని, రాత్రి పది దాటిన తర్వాత వైన్ షాపు బంద్ చేస్తున్నారని తెలిపారు. ఎక్సైజ్ అధికారులకు ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా పట్టించుకోవడంలేదని మామూళ్ల మత్తులో ఎక్సైజ్ శాఖ ఉన్నదని అర్థమవుతుందన్నారు. అధికారులు కూడా వైన్ షాపులలో భాగస్వాములుగా ఉన్నారని జోరుగా ప్రచారం జరుగుతుంది. అందుకే అధికారులు కూడా ఎవ్వరు వైన్ షాపుల విషయంలో చర్యలు తీసుకోవడం లేదని పలువురు పేర్కొన్నారు. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా పరిమిట్ రూములు నడిపిస్తూ బార్లను తలపిస్తున్నాయని పలువురు ఆరోపిస్తున్నారు. ఇట్టి విషయాన్ని పై ఎక్సైజ్ శాఖ అధికారులను వివరణ కోరగా ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా నడిపించినా చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి శ్రీనివాస వైన్స్ షాప్ యజమానులపై వెంటనే తగు చర్యలు తీసుకొని అక్కడి నుండి వైన్ షాపును తొలగించి వేరే స్థలంలో పెట్టే విధంగా తగు చర్యలు చేపట్టాలని మండల ప్రజలు వేడుకుంటున్నారు. లేని యెడల వైన్ షాప్ ముందు మహిళల చేత ధర్నా కార్యక్రమాలు చేపడతామని పేర్కొన్నారు.

# బిఆర్ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యం..

రెండేళ్లయినా అభివృద్ధిఏది..?

మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి



**ప్రజాపక్షం/రామాయంపేట :** తెలంగాణ సాధించిన కేసిఆర్‌తోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమవుతుందని మెదక్ మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం రామాయంపేట పట్టణంలోని 9వ వార్డులో బసన్నపల్లి మల్లేశంకు మద్దతుగా కంఠారెడ్డి తిరుపతిరెడ్డితో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ నాయకులు ఇచ్చిన హామీలు అమలు చేయలేదని, 6 గ్యారంటీలు, 420 హామీలు ఏమయ్యాయన్నారు. 4వేల పింఛన్, తులం బంగారం, రైతుబంధు, రైతు రుణమాఫీ చేయకుండా ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వానికి ఓట్లతో దిమ్మతిరిగే సమాధానం ఇవ్వాలని పిలుపునిచ్చారు. అభ్యర్థి మల్లేశం మాట్లాడుతూ తాను గతంలో వార్డు సభ్యునిగా చేసిన సేవలతో పాటు ప్రతినిత్యం ప్రజలకు అందుబాటులో ఉన్నానని, గతంలో ఇక్కడ గెలిచిన కౌన్సిలర్ అభివృద్ధి చేయలేదని మళ్లీ వారే వస్తున్నందున ప్రజలు అభివృద్ధికి పట్టం కట్టేందుకు కారు గుర్తుపై ఓట్లు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈసమావేశంలో బసన్నపల్లి రాజుయాదవ్, పోచమ్మల ఐలయ్య, గొండ స్వామి, భూమ మల్లేశం, బసన్నపల్లి శ్రీనివాస్, పోచయ్యతో పాటు వార్డు ప్రజలు పెద్ద ఎత్తున హాజరయ్యారు.

# కాంగ్రెస్ పాలనలో...గజ్వేల్ పట్టణానికి తీవ్ర అన్యాయం

మాజీ జెడ్పిటిసి డాక్టర్ మల్లేశం



**ప్రజాపక్షం/గజ్వేల్ :** కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో గజ్వేల్‌కు తీవ్ర అన్యాయం జరగగా, కెసిఆర్ మంజూరు చేసిన నిధులను సిఎం రేవంత్ రెడ్డి రద్దు చేసినట్లు గజ్వేల్ మాజీ జెడ్పిటిసి డాక్టర్ మల్లేశం విమర్శించారు. శుక్రవారం మున్సిపల్ పరిధిలోని ఒకటవ వార్డులో కప్ప మమత పోచయ్యకు మద్దతుగా పార్టీ శ్రేణులతో కలిసి ఆయన ఇంటింటి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడంతో పాటు రైతులు, పేదలకు మంచి చేసిన కేసీఆర్ ను మరిచిపోవద్దని స్పష్టం చేశారు. ముఖ్యంగా అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా కాంగ్రెస్ హామీలు గుప్పించి అధికారంలోకి రాగా, వాటిని మర్చిపోయినట్లు ఎద్దేవా చేశారు. ప్రాజెక్టుల నిర్మాణంతో ఈ ప్రాంతం సస్యశ్యామలం కాగా, గతంలో ఎన్నడూ లేని విధంగా పసిడి పంటలు పండుతున్నట్లు చెప్పారు. గజ్వేల్‌లో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులు గెలిస్తేనే అభివృద్ధి సాధ్యపడుతుందని, దీనిని దృష్టిలో పెట్టుకొని ఓటర్లు కెసిఆర్‌కు అండగా నిలవాలని ఆకాంక్షించారు.

# న్యాయం కోసం ఫ్లెక్సీలతో పోరాటం

బోర్లు వేసినవారికి దక్కని బిల్లులు

**ప్రజాపక్షం/నెక్కొండ :** నర్సంపేట మాజీ ఎంఎల్ఏ పెద్ది సుదర్శన్‌రెడ్డి ఎంఎల్ఏగా ఎన్నిక కాకముందు తెలంగాణ రాష్ట్ర సివిల్ సప్లయి చైర్మన్‌గా ఉన్న సమయంలో నియోజకవర్గంలోని అనేక గ్రామాల్లో బోర్లు వేయించి మోటార్లు అమర్చి ఉచితంగా సేవలు అందిస్తున్నట్లు ప్రచారం జరిగింది. అయితే ఆ బోర్లన్ని నర్సంపేట మండల మహేశ్వరం గ్రామానికి చెందిన వీరమల్ల మోహన్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి సోదరులు తమ స్వంత ఖర్చులతో తమ బోర్‌వెల్ సంస్థ ద్వారా వేశారని బాధితులు ఆరోపిస్తున్నారు. 2016 నుండి ఇప్పటి వరకు ఎన్నిసార్లు డబ్బులు అడిగినా వాయిదాలు వేస్తూ ఇప్పటి వరకు ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదని వారు వాపోతున్నారు. ఈ అప్పుల భారం త ట్టుకోలేక భూములు కబ్జా అవుతున్న పరిస్థితి, అప్పు ఇచ్చిన వారి వేధింపులు భరించలేక ఇంటికి తాళాలు వేసుకొని దొంగల్లా జీవించాల్సి వస్తోందని మోహన్‌రెడ్డి ప్రజాపక్షానికి ఆవేదన వ్యక్తం చేశారు. న్యాయం కోసం నర్సంపేట పట్టణంలో ఫ్లెక్సీలు కట్టి మాకు న్యాయం చేయం డి..లేకపోతే మాకు విషమిచ్చి చంపండి అంటూ చేసిన ఈ నిరసన ఇప్పుడు నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో సోషల్ మీడియాలో వైరల్ అవుతుంది. ఈ పరిస్థితికి కారణమైన వారు స్పందించి తక్షణమే న్యాయం చేయాలని కెసిఆర్, కెటిఆర్, హరీష్‌రావు సహా రాష్ట్ర, జిల్లా స్థాయి బిఆర్ఎస్ నేతలు జోక్యం చేసుకోవాలని బాధితులు కన్నీటి పర్యంతమయ్యారు.

# పంట మార్పిడీతోనే అధిక దిగుబడి...

వ్యవసాయ శాస్త్రవేత్త పల్లవి, ఎంఎఒ శ్రీనాథ్



**ప్రజాపక్షం/సిద్దిపేట అర్బన్ :** రైతులు అనేక సంవత్సరాల నుండి ఒకే రకమైన పంటలు వేయడం వలన భూసారం తగ్గిపోయి పంట దిగుబడులు తగ్గుతాయని,పంటల మార్పిడీతో అధిక దిగుబడులు సాధించవచ్చని ఎఆర్ఎస్ తోర్నాల వ్యవసాయ శాస్త్రవేత్త పల్లవి, ఎంఎఒ శ్రీనాథ్‌లు అన్నారు. శుక్రవారం సిద్దిపేట అర్బన్ మండలంలోని రంగధాంపల్లి గ్రామంలోని వరి పైరును వ్యవసాయ శాస్త్రవేత్త పల్లవి, ఎంఎఒ శ్రీనాథ్‌లు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అనేక సంవత్సరాల నుండి వరి పంటలను సాగు చేయడం, అధిక రసాయన ఎరువులను వాడడం వలన నేలలు చౌడుగా మారుతున్నాయని, అలాంటి నేలలు వరి పంటలకు అనుకూలంగా ఉండక ఆశించిన దిగుబడులు రాక పంట నష్టాలు వస్తాయన్నారు. అలాంటి నేలల్లో పిల్లి పెసర, జీలుగ, పచ్చిరొట్ట వంటి పంటలను సాగుచేసి నేలలో గల అసేంద్రియ లవణాలను సేంద్రీయం చేయడం వలన కొంత మేర చౌడును తగ్గించ వచ్చన్నారు. రైతులు ప్రతి సంవత్సరం పంటల మార్పిడిని పాటిస్తే నేలలు సారవంతంగా ఉండి పంట దిగుబడులను అధికంగా పొందవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎఇఒ పవన్, రైతుబంధు సమితి మాజీ జిల్లా అధ్యక్షుడు నాగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కల్వకుంట్ల కుటుంబంతో సిఎం లాలూచీ

ఎంపి ధర్మపురి అరవింద్




**ప్రజాపక్షం / గజ్వేల్ :** కల్వకుంట్ల కుటుంబంతో లాలూచీపడిన సిఎం రేవంత్ రెడ్డి అవినీతి, అక్రమాలకు పాల్పడిన మాజీ సిఎం కెసిఆర్, మాజీ మంత్రులు హరీష్ రావు, కెటిఆర్‌లను కాపాడుతున్నట్లు పార్లమెంట్ సభ్యులు ధర్మపురి అరవింద్ ఎద్దేవా చేశారు. శుక్రవారం సాయంత్రం గజ్వేల్ మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా మున్సిపల్ మాజీ చైర్మన్ గాడిపల్లి భాస్కర్ అధ్యక్షతన జరిగిన సభకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. రాష్ట్రంలో కెసిఆర్ బాటలోనే నడుస్తూ గత ప్రభుత్వ అవినీతితో రేవంత్ రెడ్డి పోటీ పడుతున్నట్లు విమర్శించారు. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంతో వందల కోట్లు దండుకున్న కెసిఆర్, హరీష్ రావుకు శిక్ష తప్పదని హెచ్చరించారు. కేంద్రం నుండి సిఎం రేవంత్ రెడ్డి నిధులు సాధిస్తూనే ప్రధాని నరేంద్ర మోదీపై విమర్శలు చేస్తున్నట్లు ఆరోపించారు. గ్రామాల్లో జరుగుతున్న అభివృద్ధి పనికి కేంద్రం నిధులు మంజూరు చేస్తోందని స్పష్టం చేశారు. లిక్కర్ కేసులో జైలు పాలైన కవిత గత ప్రభుత్వ అవినీతి, కెసిఆర్ కుటుంబ బండారం బయటపెడుతున్నట్లు తెలిపారు. రాష్ట్రం నుండి సిబిఐకి అప్పగించిన కాళేశ్వరం కేసులో చర్యల కోసం డిమాండ్ చేయడం కన్నా ముందుగా ఫోన్ ట్యాపింగ్ కేసులో బాధ్యులైన వారిని వెంటనే జైల్లో వేయాలని డిమాండ్ చేశారు. మున్సిపల్ ఎన్నికల్లో బిజెపిని గెలిపించేందుకు ప్రతి కార్యకర్త కృషి చేయాలని వివరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు సింగం సత్తయ్య, పట్టణ పార్టీ అధ్యక్షులు మనోహర్ యాదవ్, నాయకులు ఎల్లు రాంరెడ్డి, ఉప్పల మధుసూదన్, జశ్వంత్ రెడ్డి, పేర్ల శ్రీనివాస్, నాగు ముదిరాజ్, రవీందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# బిఆర్ఎస్‌లో చేరిన కాంగ్రెస్ నేతలు

**ప్రజాపక్షం/బచ్చన్నపేట :** మండలంలోని ఇటికాల పల్లి గ్రామానికి చెందిన రావుల మల్లారెడ్డి కాంగ్రెస్‌కు రాజీనామా చేసి ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి సమక్షంలో బిఆర్ఎస్‌లో తన అనుచరులతో చేరారు. ఆయనకు ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి, మాజీ ఎంపిటిసిల ఫోరం మండల అధ్యక్షుడు కనకయ్య గౌడ్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ప్రతాపరెడ్డి, సిద్ది రాంరెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, ఆజీం, రాజనర్సు, చక్రపాణి, సత్తిరెడ్డి పాల్గొన్నారు. .